తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 313 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఫిబ్రవరి 20, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

# వందశాతం మళ్లీ మనదే అధికారం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

వివరాలు 2లో



# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి

వివరాలు 2లో

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

- ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు



**న్యూఢిల్లీ, 19(తెలుగు వెలుగు):** గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ

వివరాలు 2లో



## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘన నివాళి

**హైదరాబాద్,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

వివరాలు 2లో

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

- ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష



**హైదరాబాద్, 19(తెలుగు వెలుగు):** అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,

వివరాలు 2లో

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.



## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

- 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు
- సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

**వనపర్తి,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

- కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే



**హైదరాబాద్,19(తెలుగు వెలుగు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్





## పగటి కలలుకంటున్న గులాబీ నేత

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి




## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోదీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ఎస్డీఆర్ఎఫ్‌లో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్లు జరిమానా వేసిన తప్పులేదు : కేటీఆర్

**సూర్యాపేట,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి 4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది. ఒక్కో అబద్ధానికి రూ.7వేల సింగపూర్ డాలర్ల చొప్పున.. రెండు అబద్ధాలకు 14వేల సింగపూర్ డాలర్లను కట్టాలని ఆదేశించింది.

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 19వ వాయిదాను రైతులకు ఈ నెలలో చెల్లించ నున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పిఎం కిసాన్ యోజన 19వ వాయిదా చెల్లింపులు ఈ నెల 24 నుంచి జరుగు తాయని ఆ వర్గాలు తెలిపాయి. అదే రోజు ప్రధాని మోడీ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ బీహార్‌లో కొన్ని వ్యవసాయ కార్యక్రమాలకు హాజరు కావలసి ఉంది. ఆయన పలు రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రారంభించవచ్చు.




## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

## వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పోడ్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌంట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.

## లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

- అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య

**సూర్యాపేట,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

## గండిపేట సమీపంలో కారు బీభత్సం

**హైదరాబాద్,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** హైదరాబాద్ నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. శంకర్‌పల్లి నుంచి నార్సింగి వస్తుండగా.. బుధవారం తెల్లవారుజామున గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్పందించిన స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

## వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.‘ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి‘ అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

## పగటి కలలుకంటున్న గులాబీ నేత

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

## సికింద్రాబాద్ పాస్‌పార్టు ఆఫీస్‌కు మాజీ సీఎం

**హైదరాబాద్,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. బుధవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి తన సతీమణితో కలిసి కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యూవల్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్లమాటిక్ పాస్‌పోర్టును సబ్‌మిట్ చేసి సాధారణ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేసీఆర్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌తో పాటు సతీమణి, జోగినపల్లి సంతోష్ ఆఫీస్‌లోకి వెళ్లారు. దాదాపు అరగంట పాటు రెన్యూవల్ ప్రాసెస్ జరిగింది. పాస్‌పోర్టు రెన్యూవల్ అనంతరం కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు నుంచి నందినగర్‌లోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా.. త్వరలో మాజీ సీఎం అమెరికాకు వెళ్తారనే ప్రచారం జోరుగా జరుగుతున్న వేళ కేసీఆర్ పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. పాస్టపోర్టు తీసుకున్న తర్వాత నెలా, రెండు నెలల్లో అమెరికా ప్రయాణం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ, సీఎం అవకముందు కూడా కేసీఆర్ అమెరికా గడప దొక్కిన దాఖలాలు లేవు. మనవడు హిమాన్షు అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసం అభ్యసిస్తున్న నేపథ్యంలో అక్కడకు వెళ్తారని, రెండు నెలల పాటు అక్కడే కేసీఆర్ ఉంటారనే ప్రచారం జరుగుతోంది.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 20 ఫిబ్రవరి 2025





## ఫిర్యాదులు స్వీకరించిన నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బిజెపి వారధి కార్యక్రమంలో భాగంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం (విజయవాడ)లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూపూడి రంగరాజు, బిజెపి వారధి కోఆర్డినేటర్ సుభాషిణి ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సత్తి మద్దతు కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని కలిసి మద్దతు కోరారు.మంగళవారం అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డిని దిడ్ల వీరాఘవులు కలిసి మొదటి ప్రాధాన్యత ఓటుతో పాటు పూర్తి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.

## చత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్రహిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ 395వ జయంతి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు శివాజీ సేన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన శివాజీ సేన కమిటీ సభ్యులు హిందూ బంధువులు. ముందుగా శివాజీ చౌక్ వద్ద కాషాయం జెండాను ఎగరవేసి శివాజీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సదాశివపేట పట్టణ పురవీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించి శివాజీ మహారాజ్ కి జై, జై శ్రీరామ్ అనే నినాదాలతో హోరెత్తిన సదాశివపేట పట్టణం,యావత్ హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు, పార్టీలకతీతంగానాయకులు,యువకులు చిన్న పిల్లలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు

**కొడిమ్యాల:ఫిబ్రవరి19(తెలుగు వెలుగు).**కొడిమ్యాల మండలం లోని హిందూ బందువుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శివాజీ విగ్రహ ఊర్గింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని హిందూ ఏక్త సమాజ్,విశ్వహిందూ పరిషత్,ఆరెస్సెస్ మరియు హిందూ యువత పాల్గొన్నారు.





## ఇకపై నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం: నారా లోకేశ్ నిర్ణయం

- తిరుపతి పర్యటనలో కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం
- ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత
- కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలని నేతలకు పిలుపు




**తిరుపతి:** తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని స్పష్టం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను శిరసావహిస్తూ... తన తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ కావాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్ కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయించనున్నారు. అందులో భాగంగానే నేడు తిరుపతిలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్... ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. **పనిచేసే వారిని ప్రోత్సహిస్తా..** పార్టీని బలోపేతం చేసేందుకు నేను సగం రోజు మీతో గడుపుతున్నాను. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు.. అన్నా నేను కష్టపడ్డాను.. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగు దేశం పార్టీనే. **కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి..** ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు. **వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి..** పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి **కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్...** కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



**కొడిమ్యాల:ఫిబ్రవరి19(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సహకారంతో బుధవారం రోజున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన స్థానిక ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో వచ్చే మోసపూరితమైన ప్రకటనల పట్ల అప్రమత్తం ఉండాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని,అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆకతాయిలపై 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.షీ టీమ్ కానిస్టేబుల్ సౌజన్య మానవ అక్రమ రవాణాపై,కానిస్టేబుల్ రాజేందర్ ఫేక్ సోషల్ మీడియా అకౌంట్ ల గురించి,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.పోలీస్ కళాబృందం కళాకారులు రమేష్,కమల్ పలు సామాజిక చైతన్య గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి,పోలీసులు, అధ్యాపకులు,విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జంగమయ్య గుట్టలో అయ్యాచార దీక్ష సంస్కరణలు, చండీ హవాన సంపూర్ణం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని తంగేడి పల్లి గ్రామ శివారులో శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏడు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి చండీ హవనము ఈరోజు పూజ్య గురువర్యులు షతస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ శ్రీ శివ యోగి శివాచార్య మహాస్వామి, షటస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ కొట్టూరేశ్వర శివాచార్య మహాస్వామి కరకమలములచే పూర్ణాహుతి సమర్పణతో చండీ హవనం ముగిసిందని అర్చకులు జంగం మహేశ్ స్వామి అన్నారు.అదేవిధంగా జంగమ, అక్క భక్త మహేశ్వరుల పటులకు దీక్ష సంస్కరణలో అప్పగార్ల కమలములచే లింగదీక్ష సంస్కరణలు చేశారు.పూర్ణాహుతిని యజ్ఞపురుషునికి సమర్పించే సమయంలో పూజ్య గురువర్యులు శివయోగి శివాచార్య మహాస్వామి మాట్లాడుతూ లోక కళ్యాణము, లోకమంతా పంట పొలాలతో సస్యశ్యామలంగా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఈ ప్రాంతమంతా ఎంతో సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో ఈ చండీ హవనము ఈ జంగమయ్య గుట్ట క్షేత్రంలో నిర్వహించినట్లు అన్నారు. అదేవిధంగా వీరశైవ ధర్మంలో లింగ దీక్ష సంస్కరణ ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని స్త్రీ పురుష భేదం లేకుండా ఇద్దరికీ దీక్ష సంస్కారం చేసే గొప్ప ధర్మం అని కొనియాడారు.చండీ హవనం ముగింపులో పూర్ణాహుతి సమర్పించే సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూర్ణాహుతి నమస్కరించుకొని మహా మంగళహారతి నిర్వహించి యజ్ఞ భస్మధారణ చేసినట్లు అర్చకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బక్కయ్య స్వామి మడివాలయ స్వామి విజయకుమార్ స్వామి ఓంకార్ స్వామి అన్నయ్య స్వామి భక్తులు పాల్గొన్నారు.



## మాద్వార్ తాండలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- భారీ బైక్ ర్యాలీతో శోభయాత్ర





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 19:** నారాయణఖేడ్ మండలం పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క జయంతిని మద్వార్ తాండ గ్రామపంచాయతీలోని గునుకుల కుంట గ్రామ చౌరస్తాలో భారీ ఎత్తున జరుపుకోవడం జరిగినది. గ్రామంలోని ప్రజలందరూ గ్రామంలోని హనుమాన్ మందిరం నుండి ర్యాలీగా గునుకుల కుంట చౌరస్తా వరకు బైక్ శోభ యాత్ర తీయడం జరిగినది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ తల్లి జీజియభై తండ్రి షాహజి బోస్లే గారికి 1630లో ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోఉన్నా పూణే జిల్లాలోని జున్నార్ పట్టణంలోని శివనేరి కోటలో శివాజీ మహారాజ్ జన్మించారని గుర్తు చేశారు. తల్లి జిజాబాయి పార్వతి భక్తురాలు కనుక తన కుమారుడికి శివాజీ అని పేరు పెట్టడం జరిగింది పార్వతిని శివయ్ అని మరాఠాలు పిలిచేటటువంటి వారు అని గుర్తు చేశారు. చత్రపతి శివాజీ గారికి తన తల్లి జిజియా భాయ్ మొదటి గురువు తల్లి మాటల్లో అడుగుజాడల్లో నడిచేటటువంటి వాడే ఛత్రపతి శివాజీ. ఈయనకు భవాని మాత దేవత అంటే చాలా ఇష్టం. ఇతర స్త్రీల పట్ల గౌరవాన్ని ఇతర మతాల పట్ల గౌరవాన్ని తన తల్లి దగ్గర నుండి నేర్చుకున్నారు. మరాఠా ప్రజల కోసం అనేక మతమార్పిడులు జరగకుండా ఔరంగజేబు లాంటి వాళ్లతో కొట్లాడి తన ప్రజలను తను కాపాడుకుంటూ, తన సంస్కృతిని ,తన మతాన్ని కాపాడుకుంటూ, మతమార్పిడులు జరగకుండా, మరాఠా ప్రజల మనసులో దేవుడిగా నిలిచినటువంటి చత్రపతి శివాజీ గారిని నిజమైన హిందువుగా ధర్మ రక్షకుడిగా మనం పిలుస్తాము. ఈయనకు 1674 సంవత్సరంలో జూన్ 6న రాయగడ్ లో మారాఠా ప్రజల అభిమానంతో సింహాసనాన్ని అధిష్టించిటం ద్వారానే చత్రపతిగా పేరు రావడం జరిగిందనీ తెలియజేశారు. యువకులు అందరు కూడా శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియచేసారు. ప్రతి ఏట జరిగే ఈ శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవంలో శోభయాత్రలో గ్రామంలోని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు కూడా పాల్గొని విజయవంతంగా శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకోవడం జరిగింది.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 19:** నారాయణఖేడ్ లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం నారాయణఖేడ్‌లోని శివాజీ చౌక్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ పుష్పాంజలి అర్పించారు . ఈ సందర్భంగా న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ దేశానికే గర్వకారణమని కొనియాడారు, భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మజహర్, అబ్దుల్ జబార్, అమీర్ ఖాన్, షేక్ అంజద్, ఇమ్రాన్, అమీర్ ఖాన్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన చండీ హవనం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని తంగే డపల్లి గ్రామంలోని శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏడు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి చండీ హవనము ఈరోజు పూజ్య గురువర్యులు షతస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ శ్రీ శివ యోగి శివాచార్య మహాస్వామి, షటస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ కొట్టూరేశ్వర శివాచార్య మహాస్వామి కరకమలములచే పూర్ణాహుతి సమర్పణతో చండీ హవనం ముగిసిందని అర్చకులు జంగం మహేశ్ స్వామి అన్నారు.పూర్ణాహుతిని యజ్ఞపురుషునికి సమర్పించే సమయంలో పూజ్య గురువర్యులు శివయోగి శివాచార్య మహాస్వామి మాట్లాడుతూ లోక కళ్యాణము, లోకమంతా పంట పొలాలతో సస్యశ్యామలంగా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఈ ప్రాంతమంతా ఎంతో సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో ఈ చండీ హవనము ఈ జంగమయ్య గుట్ట క్షేత్రంలో నిర్వహించినట్లు అన్నారు. చండీ హవనం ముగింపులో పూర్ణాహుతి సమర్పించే సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూర్ణాహుతి నమస్కరించుకొని మహా మంగళహారతి నిర్వహించి యజ్ఞ భస్మధారణ చేసినట్లు అర్చకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మడివాలయ స్వామి విజయకుమార్ స్వామి ఓంకార్ స్వామి అన్నయ్య స్వామి భక్తులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## మహా కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మహా కుంభమేళాలో బుధవారం గంగా యమున సరస్వతీ సంగమం ఘాట్‌లో కుటుంబ సమేతంగా పుణ్య స్నానం ఆచరించారు. స్థానికంగా ఉన్న పలు ఆలయా లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## వివేకానంద నగర్ డివిజన్లో ఘనంగా ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూజలు చేసి కేక్ కట్ చేసి వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

## జువెల్స్ సేల్స్, ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఆదిలక్ష్మి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి టిజిఆర్ పంక్షన్ హాల్ లో పిఎంజె జూవెల్స్ (డైమండ్ అండ్ గోల్డ్) రాజమహేంద్రవరం ఏర్పాటు చేసిన సేల్స్, ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ప్రారంభించారు. బుధవారం ముందుగా దీపారాధన చేసి సేల్స్, ఎగ్జిబిషన్ ఆదిలక్ష్మి ప్రారంభించారు.

## జాబితాపూర్‌లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ సేవాదళం గ్రామ యువకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు,శివాజీ మహారాజ్ కు పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేసి శివాజీ మహారాజు చరిత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు,ప్రజలు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయం...

- హెచ్‌ఎఫ్‌సివి ఫౌండషన్ తృతీయ వార్షికోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...
- సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు...
- ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం...
- హెచ్ ఎఫ్‌సివి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం నియోజకర్గం పరిధిలోని కేపీ హెచ్ బి బస్టాప్ సమీపంలోని పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురయిన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె దక్కిందన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని, సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ సద్భావన యాత్ర...

- చత్రపతి శివాజీ అందరి వాడు ఆదర్శ పరిపాలకుడు...
- కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** చత్రపతి శివాజీ అందరి నాయకుడని బిజెపి నేతలు మాత్రం శివాజీ తమ నేత అని ప్రచారం చేసుకోవడం వారి స్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం అని చత్రపతి శివాజీ ప్రజలకు ఎనలేని సేవలందించి ఆదర్శ పరిపాలకుడిగా సత్ప్రవర్తనతో పరిపాలన అందించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్ నుండి రోడ్ నెంబర్ 1 లో జరిగిన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయనఅనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయ నీ కొనియాడారు. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీనిగొప్పరాజుగా చేసాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైకల్, రాజేష్ గౌడ్, లక్ష్మి, అశోక్ ముదిరాజ్, కిట్టు, రాజు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామ కృష్ణారెడ్డి, సుభాష్, శివాజీ స్టాచ్ సభ్యులు రాజ్ కుమార్ జాదవ్ సురేష్ జాదవ్, మరియు భారీ సంఖ్యలో యువకులు యువతులు చత్రపతి శివాజీ అభిమానులు ఎన్నిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినము సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నివాసం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందడి మాట్లాడుతూ గత మూడు పర్యాయాలుగా కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రజలు మనసు గెలిచి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని నిత్యం ప్రజల గురించి ఆలోచించే గొప్ప నాయకుడని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి ,శ్యామల రాజు, సురేష్ రెడ్డి, రాజేష్ రాయ్, నాగేశ్వరరావు, హనుమంత్ రావు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం...

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలనీ కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈనెల 27న జరగనున్న మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డిని గెలిపించాలని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా లోని స్థానిక సత్య కన్వెన్షన్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధులుగా ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ, ఎస్సి, ఎస్టి మరియు మైనార్టీ శాఖ ప్రభుత్వ ప్రధాన సహదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కారు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మి కాంతారావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేలకు పైగా ఉద్యోగాలను యువతకు ఇప్పించిందని, అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుటుందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్టం ఎంతో అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధైర్యసాహసాలకు మారు రూపం,ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు చత్రపతి శివాజీ: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హిందు ధర్మం కాపాడిన దురంధరుడు,పరాయిలకు సింహస్వప్నం మరాఠా వీరుడు చత్రపతి శివాజీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ 395'వ పుట్టినరోజు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ రోడ్ నెంబర్ – 9 లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హిందూ బంధువులు శివాజీ సేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ జన్మదిన వేడుకల్లో వారి ఆహ్వానం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించిన యోధుడు, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని సందేశాన్నిచ్చిన దేశభక్తుడు అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని సూచించారు. శివాజీ జయంతి వేళ ఆయనలో ఉన్న విధంగా ధైర్యసాహసాలు, మంచి తనం, అన్యాయంను ఎదుర్కొనే సాహసం, ధర్మస్థాపనకు, అధర్మంను కూకటి వేళ్లతో పేకిలి వేసేందుకు అవసరమైతే ఎంతకైన పోరాడాలని ఆయన జీవితంలోని సంఘటనల ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకై మనమందరం కృషి చేద్దామని చెప్పారు. తదనంతరం స్థానిక నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు.అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి పులిగోల్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ , డివిజన్ నాయకులు అంకిత్, స్థానిక డివిజన్ లోని బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్పల్లి నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ను కలిసిన కాంగ్రెస్ నేత మళ్లీ రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుమారు గంటకు పైగా ఇరువురు చర్చించారు. ముఖ్యంగా జాతీయ రహదారితో పాటు స్థానిక రహదారుల పైన ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, మురికి నీటిపారుదల పరిసర ప్రాంతాలు చెరువులు, కుంటల్లో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వాటి కట్టడికి తీసుకోవాలని చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హయాం లో సర్దార్ పటేల్ నగర్ హస్మత్ పేట లో ఏర్పాటు చేసిన మోడల్ రైతు బజార్లు నేటికీ కూడా టిఆర్ఎస్ నాయకుల కబంధహస్తాల్లో ఇరుక్కుపోయాయని వాటిని విడిపించాలని సూచించారు. కెపి హెచ్ బి లో కట్టాల్సిన వంద పడకల ఆసుపత్రి, మూసాపేట వై జంక్షన్ లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ వీధి దీపాల ఏర్పాటు త్రాగునీరు సమస్యలతో పాటు నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వాటికి నిధుల విడుదల వంటి అంశాలపై రమేష్ జోనల్ కమిషనర్ తో కూలంకషంగా చర్చించారు. అదేవిధంగా మలేషియా టౌన్షిప్ లోని సీనియర్ సిటిజన్స్ ను పక్కనే గల పార్కులో వాకింగ్ కు సైతం అనుమతించడం లేదన్న టౌన్షిప్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు పై జోనల్ కమిషనర్ స్పందించారు. సమస్య పరిష్కారం కోసం హామీ ఇచ్చారు.

# హిందుత్వాన్ని అడ్డు పెట్టుకొని ఎమ్మెల్యే పై బురద జల్లే ప్రయత్నం

## – పాపాల చిట్టాతో ఆరోపణలు తిప్పికొట్టిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో, స్పెషల్ న్యూస్ (రాజమహేంద్రవరం):** అనపర్తి శివారు కొత్తూరు జగనన్న కాలనీలో నిర్మించిన శివాలయం పై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భక్తితో, సొంత ధనంతో రూ.20 లక్షల వ్యయంతో ఆలయం నిర్మిస్తే విగ్రహ ప్రతిష్ఠాపన జరగకుండా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడ్డుకున్నారని చేసిన ప్రచారం ఒట్టిదే అని తేలిపోయింది.బిజెపి ఎమ్మెల్యే అయ్యుండి హిందూ దేవాలయాన్ని అడ్డుకుంటున్నారని ఆలయ నిర్మాణదారులు చేసిన ప్రచారం ఆయన ప్రతిష్ట దిగజార్చడానికే అనేది అక్షర సత్యమని బోధపడుతుంది.ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రెస్ మీట్ తో మరెన్నో అవినీతి,అక్రమాలు "వెలుగు"లోకి వస్తున్నాయి.అప్పటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డిని ఆలయ నిర్వహకులు తమ స్వార్థం కోసం,అవసరాల కోసం వాడుకుని అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించారనే విషయాలు ఒక్కొక్కటి బయటకు రావడం మరో విశేషం.తమ స్వార్థం కోసం ఆలయాన్ని అడ్డుపెట్టి మాజీ ఎమ్మెల్యేని ఈ వివాదంలో దింపారని అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా లేనప్పుడు కూడా మరో విధంగా వాడుకుంటున్నారని బహుశా ఆయనకి తెలిసింది కూడా పది శాతం వాస్తవాలు మాత్రమే అని వైసిపిలోనే బహిరంగ చర్చ సాగుతోంది.ఏ ఎండకు ఆ గొడుగు పట్టే ఈ వ్యక్తులు కూటమి నేతల ద్వారా ఎమ్మెల్యే నల్లమిల్లి కి దగ్గర అయ్యే ప్రయత్నం చేసినప్పటికీ ఆ నేతలు ఎవరూ వీరిని పట్టించుకోలేదనేది జగమెరిగిన సత్యమని పలువురు చెప్పుకోవడం విశేషం.ఇక వివరాల్లోకి వెళితే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆలయ నిర్మాణదారులు గత ఐదేళ్లలో చేసిన అక్రమాలు, అవినీతి ఒక్కొక్కటిగా వివరించి వారు ఎటువంటి దుర్మార్గాలకు పాల్పడ్డారో





వివరించడం విశేషం. కొత్తూరు కాలనీలో ఒక పట్టాదారునికి సంబంధించిన స్థలంలో శివాలయం నిర్వహించడం జరిగిందని ఇటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. ఎక్కడ ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయో అధికారులు సర్వే నిర్వహించడం జరిగిందని ఆ సర్వేలో లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకోనట్టు తేలిందని దీనిపై లబ్ధిదారుడుని వివరణ అడగ్గా ఇష్టానుసారంగా మాట్లాడటంతో కలెక్టర్కు అధికారులు ఫిర్యాదు చేశారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. మా మాది వివాహ హడావిడిలో ఉన్న మాకు విషయం తెలిసి విగ్రహ ప్రతిష్టాపడం సరైన విధానం కాదని ఆలోచించి కలెక్టర్, ఎస్పీతో మాట్లాడగా అనుమతికి దరఖాస్తు చేసుకుంటే అనుమతి వచ్చిన తర్వాత ప్రతిష్ట జరుపుకోవచ్చును సూచించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ ఒక కమిటీగా ఏర్పడి నిర్మాణం చేసిన వ్యక్తులను పిలిపించి అనుమతులు వచ్చేవరకు వాయిదా వేయమని త్వరగా ఆ ప్రతిపాదన నిర్ద్వందంగా తిరస్కరించి చేతనైంది చేసుకోండి మేము చూసుకుంటాం అని సమస్య మరింత జటిలం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంఘటనకు ఎమ్మెల్యే కారణమంటూ మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి వక్ర భాష్యం చెప్పారని విమర్శించారు. ఆలయ నిర్మాణదారులు సొంత సొమ్ముతో ఆలయం నిర్మించారని తెలియని కొంతమంది అనుకుంటున్నారని కానీ చేసిన పాపాలు పోగొట్టుకునేందుకే ఈ ఆలయ నిర్మాణం అని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. కాలనీలో సుమారు నాలుగు కోట్ల అవినీతికి సూత్రధారుడు ఈ వ్యక్తి అని అన్నారు. మతిస్థిమితం లేని వ్యక్తి భార్యని ట్రాప్ చేసి 12 కోట్ల ఆస్తి 80 లక్షలకు కాజేసి ఆ కుటుంబంలో చిచ్చు రేపి యజమాని చావుకి కారణమైన మహానుభావులు అంటూ ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు. ప్రకాశ్ అనే కార్యకర్త పంచాయతీ మెంబర్గా పోటీ చేసి ఓడిపోతే ఆ ఇంటికి సైలెన్సర్ తీసేసిన ట్రాక్టర్ తో వెళ్లి హడావిడి చేసి ఒక చూడిగేది, దూడ చనిపోవడానికి కారకులు వీరేనని ఎమ్మెల్యే సవివరంగా వివరించారు. అసలు మానవత్వం లేని ఈ వ్యక్తి దుర్మార్గంగా వ్యవహరించి గత ఐదేళ్లు కొట్లాది రూపాయలు అక్రమంగా దోచుకుని పాప ప్రక్షాళనకు ఈరోజు శివాలయం నిర్మించడం జరిగిందంటూ ఘాటుగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పందించారు.

# వలస జీవులైన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా...

**● జీహెచ్ఎంసీ ఎన్నికలలో కార్పొరేటర్? టికెట్? పాలమూరు వాసులకు ఇప్పించే బాధ్యత నాది...**

**● తల్లి తండ్రులు పిల్లలకు మంచి విద్యను అందించేందుకు పాటు పడాలి... ● తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్? అండ్? ఎక్సైజ్?, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హైదరాబాద్? నగరానికి వలస వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్? అండ్? ఎక్సైజ్?, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్?పల్లి ఎల్లమ్మబండ జన్మభూమికాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావును బోనాలు, బతుకమ్మ, కోలాటంలతో స్వాగతం పలికారు. భారి క్రేన్?తో మంత్రికి గజ మాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు అంబేద్కర్? విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబాయి, పుణే నగరాలే కాకుండా దేశ విదేశాలలో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనని అన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలి





పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు పాలమూరు వాసులని అన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలను, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇటు వంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంఘం సభ్యులకు, పాలమూరు వాసులకు అండగా ఉంటానని అన్నారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘంకు తన ద్వారా 5 లక్షల రూపాయలు నిధిని సమకూరుస్తానని అన్నారు. అదే విధంగా ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులుగా పాలమూరు వాసులతో పాటు వేరే ప్రాంతాలకు చెందిన వారు కష్టం చేసుకుంటు నగరంలో జీవనం కొనసాగిస్తున్నార నీ వారికి భవన నిర్మాణ కార్మికుల కార్డులను అందజేసి ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సంఘం సభ్యులకు సూచించారు. అదే విధంగా పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నిష్ణాతులైన, అపార అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో విద్యా బోధన అందించేలా కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఆల్విన్? కాలనీ డివిజన్? పరిధిలో వేలాది సంఖ్యలో పాలమూరు వాసులు నివాసం ఉంటున్నారని, రానున్న జీహెచ్?ఎంసీ ఎన్నికలలో పాలమూరు వాసులకు టికెట్? కెటాయించాలని స్థానికులు కోరడంతో ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడితో మాట్లడి తప్పకుండా పాలమూరు వాసులకు టికెట్? కెటాయించేలా చూస్తానని హామి ఇచ్చారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు ప్రస్తుతం అందిస్తున్న తమ సేవలు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడానికి మరింత విస్తరించి ప్రతి ఒక్క నిరుద్యోగికి బాసటగా ఉండాలని, ప్రతి విద్యార్థికి తోడుగా ఉండాలని కోరారు. అనంతరం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎం.ఏ. కరీమ్? మాట్లాడుతూ ఇప్పటికే పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకుడి కోసం పాలమూరు టీ స్టాల్?ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా సంఘం కార్యాలయంలో త్వరలో గ్రంథాలయం, స్టడి రూంలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం అవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్? పంతులు, గోపాస్? రవీందర్?, సంకి సత్యం, గోపాస్? చంద్రశేఖర్?, బంగారి బండి, దాసరి కుర్మయ్య, కందూరి రాములు, లోకేష్? రెడ్డి, ప్రదీప్? రెడ్డి, గోపాల్?, సాయి, వెంకటేష్?, యాదగిరి, శ్రీకాంత్?, శ్రీరాం పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు



**కొడిమ్యాల:ఫిబ్రవరి19(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని కొండూరి కొండయ్య ఇంటి ప్రక్కన రాగి రఘునందన్ పాత ఇంటిని డిస్మెటల్ చేసి, నూతన ఇంటిని నిర్మాణం చేస్తున్న క్రమంలో కొండయ్య ఇంటిని నష్టపరిచాడని కొడిమ్యాల గ్రామపంచాయతీలో ఈవో వంశీవర్ధన్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన న్యాయం చేయకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని, తేదీ 25 నవంబర్ 2024 రోజున జగిత్యాల కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో మల్యాల సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి రఘునందన్ యొక్క పాత ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తీసుకొని మరియు కొడిమ్యాల గ్రామపంచాయతీ నందు సమాచార హక్కు చట్టం ద్వారా నూతన ఇంటి యొక్క నక్ష తీసుకున్నాడు. వాటిలో పాత ఇంటి నక్ష మెజర్మెంట్లో 26 ఫీట్ల వెడల్పు, 41 ఫీట్ల లోతు ఉన్నది,కాని గ్రామ పంచాయతీ ఇచ్చిన నూతన నక్ష 33.6 ఫీట్ల వెడల్పు, 44 ఫీట్ల లోతుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టాడని, రాత్రికి రాత్రే గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ లేకుండా బోరు బావి వేశాడని, సెప్టిక్ ట్యాంక్ పర్మిషన్ లేకుండా నిర్మించాడని ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు, దానితో కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డిపిఓ ఆదేశాల మేరకు బుధవారం రోజున కొడిమ్యాల ఎంపీఓ ప్రవీణ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో వచ్చి ఫిర్యాదు చేసిన ఇంటి యొక్క మెజర్మెంట్స్ తీసుకున్నారు.ఎంపీ ఓ ప్రవీణ్ ను వివరణ కోరగా పై అధికారులకు రిపోర్ట్ పంపిస్తామని తెలిపారు.

## దీనబంధు చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్లో గల దినబంధు కాలనీ చౌరస్తాలోని చత్రపతి శివాజీ విగ్రహం వద్ద బిజెపి నాయకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఓబీసీ లీగల్ సెల్ కన్వీనర్ చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ చత్రపతి శివాజీ విగ్రహానికిూలమాలవేసి నివాళులు అర్పించారు. దేశం కోసం ధర్మం కోసం మొగలు చక్రవర్తులను ఎంతోమంది కిరాతకమైన రాజులను లెక్కచేయకుండా నరికి చంపిన వీర యోధుడు శివాజీ అన్నారు. దేశం కోసం యువత ప్రాణాలు అర్పించాలని చాటి చెప్పిన యోధుడని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనంత నాగరాజు, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా, విశాల్ సాగర్, భరత్ మాజీ అధ్యక్షుడు నర్సింగరావు పాల్గొన్నారు.





## మరాఠా యోధుడి జీవితం యువతకు ఆదర్శం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 19:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో శ్రీ రాం సేన ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యమనికి హాజరైన ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ మరాఠా యోధుడి జీవితం యువతకు ఆదర్శం అన్నారు. అదేవిధంగా "శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి ప్రతి యువకుడికి ప్రేరణగా నిలుస్తాయి. ఆయన జీవితం నుంచి నేర్చుకోవాల్సిన విలువలు ఎన్నో ఉన్నాయి" అని పేర్కొన్నారు. శ్రీ రాం సేన సభ్యులు మాట్లాడుతూ, "శివాజీ మహారాజ్ ప్రజల సంక్షేమం కోసం చేసిన పోరాటం అమోఘం. సమాజంలో న్యాయం, ధర్మం నిలుపుదలకు ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకం" అని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించగా, యువకులు శివాజీ మహారాజ్ చిత్రపటాలతో నినాదాలు చేస్తూ సాగారు. అలాగే, అన్నదానం నిర్వహించి భక్తులకు భోజనం వడ్డించారు. శ్రీ రాం సేన సభ్యులు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఇవోఆర్డి ఆదేశం



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** ప్రతి గ్రామంలో చెత్త సమస్య లేకుండా ప్రజారోగ్యం కాపాడుకోవడానికి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు అన్నీ కూడా పని చేసే విధంగా కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు బాధ్యతాయుతంగా పనిచేయాలని లేనిచో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెదపూడి మండలం విస్తరణ అధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పెదపూడి పంచాయతీలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరితో ఇవోపిఆర్డి ఎంఎస్?ఎన్ రెడ్డి కాన్ఫరెన్స్ నిర్వహించి అనేక విషయాలపై పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామానికి క్లాప్ మిత్రాలను విధిగా నియమించి తడి, పొడి చెత్త వేరువేరుగా క్లాప్ మిత్రాల ద్వారా సేకరించి చెత్త సంపద తయారీ కేంద్రం వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో వీధి సభలు పెట్టి ప్రజలకు తడి పొడి చెత్త అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎం ఎస్ ఎన్ రెడ్డి ఆదేశించారు. గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి గ్రామస్తులందరికీ తెలిసే విధంగా గోడ పత్రికల ద్వారా తెలియజేయాలని ఈవోపీఆర్డి ఎం ఎస్ ఎన్ రెడ్డి ఆదేశించారు. చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగములకు తీసుకొచ్చి సంపూర్ణ చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పెదపూడి మండల పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ విస్తరణాధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి ఆదేశించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షురాలుకి శుభాకాంక్షలు

**మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గా పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నిక కావడంతో బుధవారం మఠంపల్లి మండలానికి చెందిన బి జె పి సీనియర్ నాయకులు శ్రీలత రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పతల్ల పుల్లయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు దుండిగల ఎల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు సంపతి ఆదినారాయణ యాదవ్, మండల దళితమోర్చా అధ్యక్షులు ఆరాల సైదులు కలిశారు



# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**● మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీ రాజ్ , రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష ● గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు చేయాలి ● బిల్లుల వసూలు పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు ● ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రానున్న వేసవికాలంలో జిల్లాలో ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని మరమ్మత్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు . అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ పంచాయతీరాజ్ రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. నీటి ఎద్దడి వున్న ప్రాంతంలో అద్దె బోర్లు తీసుకొని ట్యాంకర్ ఏర్పాటు చేసి అవసరమైన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు లక్ష్యంగా మున్సిపల్ బిల్ కలెక్టర్లు కమిషనర్లు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు ఇందుకు ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలని సూచించారు. టాక్స్ చెల్లిస్తే ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి 100% పనులు వసూలు ఎలా మున్సిపాలిటీలలో 100% నీటి పన్ను వసూలు జిల్లాలోని పరిశ్రమలలో కూడా పనులు వసూలు చేయాలని సూచించారు . జిల్లాలో పన్నుల బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేయాలన్నారు. మున్సిపాలిటీలలో అదనపు అంతస్తుల కళాశాలభవనాల, పరిశ్రమల నిర్మాణం కోసం దరఖాస్తులను పరిశీలించి వెంటనే పన్నులు వసూలు చేసి అనుమతులు మంజూరు చేయాలని అన్నారు అధికారులకు సూచించారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న పార్కులకు ప్రజలు ఆరోగ్యం కొరకు, అహ్లాదమ్ కొరకు వస్తుంటారని వాటిలో అవసరమైన అన్ని రకాల పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని చిన్నపిల్లలకు, పెద్దలకు పార్కులలో అహ్లాదకర వాతావరణ ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కులలో రిపేర్లు చేయాలి అధికారులకు సూచించారు. హెచ్ఎండిఏ పరిధిలో చెరువుల పరిరక్షణ ఎఫ్ ఎన్ , పీఎన్ దరఖాస్తులు పరిశీలి ంచి లి.ఎన్ఓసీలు జారీ చేసేటప్పుడు చెరువులను పరిగణలోకి తీసుకోవాలని ఇరిగేషన్ రెవెన్యూ హెచ్ఎండిఏ మున్సిపల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలు పట్టణాలలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తరతకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని,మిషన్ భగీరథ కనెక్షన్లు తాగునీటి పైపులు లైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , పబ్లిక్ హెల్త్ అధికారి ప్రతాప్, జిల్లా ఉన్నతాధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





















**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఫని కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన కలెక్టర్. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన కలెక్టర్. మహిళలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విఫణి కార్యక్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండి మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ ఇవ్వడం ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన శిక్షలను అందించడం మన విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారు అన్నారు. సిఎస్ఆర్ నిధులతో ఈ కార్యక్రమానికి తోడ్పాటున అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్థాల్‌లను కలెక్టర్ పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో చేయూతన అందించడం వల్ల విద్యార్థులు భవిష్యత్తు బాటలు వేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అరుణ తెలిపారు.

## ఇంటిలలో దొంగతనం దొంగని అరెస్ట్ మల్లాపూర్ ఎస్పి కే రాజు

**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** అంతర్ జిల్లా ఇంటిలో దొంగ అరెస్ట్గత కొంతకాలంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లు మరియు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి. మల్లాపూర్ ఎస్సై కే రాజు. నిందితుడి నుండి 103 గ్రాముల బంగారు ఆభరణాలు, 125.3 గ్రాముల వెండి ఆభరణాలు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ 11 లక్షల రూపాయలువివరాలుజగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ , మెట్పల్లి డిఎస్పి ఏ రాములు పర్యవేక్షణలో, మెట్ పల్లి సీఐ ఏ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని గుర్తించింది. 18-02-2025 మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మల్లాపూర్ ఎస్సై కే రాజు తన సిబ్బందితో కలిసి ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా. మోటార్ సైకిల్ పై వస్తున్న నిందితుడిని అనుమానాస్పద స్థితిలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు.నిందితుడి నేపథ్యం.నిందితుడి పేరు మిట్టపల్లి లక్ష్మణ్ రవి పుండలిక్ విజయ్. తండ్రి: గజ్జారం, వయస్సు: 28 సం. కులం వీరముష్టి, చిరునామా: బైంసా పట్టణం, నిర్మల్ జిల్లా. స్వస్థలం: బైంసా, నిర్మల్ జిల్లా.లక్ష్మణ్ చిన్నతనంలో తల్లిదండ్రులతో కలిసి రాజీవ్ నగర్, బైంసాలో ఉండేవాడు. అతనికి నలుగురు అన్నదమ్ములు, ఇద్దరు అక్కలు ఉన్నారు. నలుగురు అన్నదమ్ములలో లక్ష్మణ్ మూడవ వాడు. 6వ తరగతి వరకు బైంసాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో తండ్రి కొట్టడంతో ఇంటి నుండి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నాడు. అక్కడ దాతలు పెట్టిన భోజనం తింటూ రైల్వే స్టేషన్ లోనే పడుకునేవాడు. కొన్ని రోజుల తర్వాత నాంపల్లిలోని భావర్చి హోటల్ లో 3 సంవత్సరాలు టేబుల్ క్లీనర్ గా పనిచేశాడు. హోటల్ యజమాని జీతం సరిగా ఇవ్వకపోవడంతో గొడవపడి బయటకు వచ్చాడు. నాంపల్లి కూలీ అడ్డాలో కూలీగా పని చేస్తుండగా, ఒక వ్యక్తి పరిచయం అయ్యాడు. అతను పని ఇప్పిస్తానని గుల్బర్గా, కర్ణాటకకు తీసుకువెళ్లి దొంగతనాలు ఎలా చేయాలో నేర్పించాడు. ఒకరోజు ఆ వ్యక్తి లక్ష్మణ్ ను గుల్బర్గా రైల్వే స్టేషన్ లో వదిలి పారిపోయాడు. లక్ష్మణ్ తిరిగి హైదరాబాద్ వచ్చి అక్కడక్కడ పనులు చేస్తూ మద్యం, పేకాటకు బానిసయ్యాడు. కూలీ పనితో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.లక్ష్మణ్ ఒంటరిగా బస్సుల్లో వివిధ గ్రామాలకు వెళ్లి, తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి, బీరువాలు తెరిచి బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు దొంగిలించేవాడు. రోడ్లపై నిలిపి ఉంచిన తాళం లేని మోటార్ సైకిళ్లను కూడా దొంగిలించి, వాటిని ఉపయోగించి మరికొన్ని దొంగతనాలు చేసి, వదిలివేసేవాడు. దొంగిలించిన సొమ్ముతో లాడ్జిల్లో ఉంటూ జల్సాలు చేసేవాడు. లక్ష్మణ్ ఇప్పటివరకు 40 దొంగతనాలు చేయగా, 28 కేసులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించింది. అతను గతంలో మూడుసార్లు.మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్. పోలీసుల నుండి తప్పించుకుని పారిపోయాడు. చివరగా, ఆగస్టు 2024లో నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండలంలో ఒక దొంగతనం, అక్టోబర్ 2024లో కమ్మర్పల్లి మండలంలో ఒక దొంగతనం చేసి, పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళాడు. డిసెంబర్ 2024లో బెయిల్ పై బయటకు వచ్చి మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో ఒక దొంగతనం, ముత్యంపేట గ్రామంలో మరొక దొంగతనం. మెట్పల్లి పట్టణంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం. మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో మరొక దొంగతనం చేశాడు.స్వాధీనం చేసుకున్న సొత్తు 103 గ్రాముల బంగారు ఆభరణాలు125.3 గ్రాముల వెండి ఆభరణాలు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ సుమారు 11 లక్షల రూపాయలుఈ అంతర్ జిల్లా గజదొంగను చాకచక్యంగా పట్టుకున్న సిఐ ఏ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కే రాజు సిఐ నిరంజన్ రెడ్డి మరియు వారి సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పెల్లి డిఎస్పి ఏ రాములు ప్రత్యేకంగా అభినందించారు.





## ఆర్టీసీ ప్రయివేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బాలుడు మృతి

**● నడుచుకుంటు వెళుతున్న బాలుడిని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ● బస్సుతో పాటు డ్రైవర్‌ను పోలీసులకు అప్పగింత ● బాలుడి కుటుంబంలో విషాధం నింపిన ఘటన**



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి : 19బంట్వారం:** ఆర్టీసీ ప్రయివేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఏడేళ్ల బాలుడు బలి అయ్యాడు. రోడ్డు పక్కనుంచి నడుచుకుంటూ వెళుతున్న బాలుడిని బస్సు ఢీ కొనడంతో గాయాలపాలైన బాలుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. బుధవారం బషీరాబాద్ మండలంలో జరిగిన,ఈ సంఘటన వాళ్ళ కుటుంబంలో విషాధం నింపింది. చనిపోయాడని వైద్యులు తెలపడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం,బషీరాబాద్ మండలంలోని టాకీ తాండాకు చెందిన రాథోడ్ వెంకటేష్ కుమారుడు రాథోడ్ శ్రీరామ్(7) చదువుకుంటున్నాడు.బుధవారం సాయంత్రం తాండాలోని రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుండగా తాండూరు నుంచి క్యాద్గీర వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు(టీఎస్ 34 టీఏ 6545) డ్రైవర్ నిర్లక్ష్యంగా,అజాగ్రత్తగా నడిపిస్తూ బాలుడిని ఢీకొట్టాడు. ఈ క్రమంలో బస్సు కింద పడిన శ్రీరామ్ తలకు, ఛాతి భాగంలో గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బస్సును అడ్డగించి గాయాలపాలైన శ్రీరామ్ ను 108 సాయంతో తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని సూచించారు. కొద్ది సేపటికే బాలుడు శ్రీరామ్ మృతి చెందాడు.దీంతో బాలుడు తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటన స్థానికులను కంటతడి పెట్టించింది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. మరోవైపు ప్రమాదానికి కారణమైన బస్సును స్థానికులు బషీరాబాద్ పోలీస్టేషన్‌కు తరలించారు. అజాగ్రత్తగా నడిపించిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

## ఫర్నిచర్ షాప్ దగ్ధం పరిశీలించిన ఎమ్మెల్యే

**వనపర్తి :** 22వ వార్డు బాలాజీ నగర్ కు చెందిన జీవన్ రావు ఫర్నిచర్ షాపు ప్రమాదవశాత్తు కాలిపోయింది స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ ప్రమాదంలో షాప్ లో ఉన్న సోఫా సెట్లు, కుర్చీలు, తలుపులు, దర్వాజాలు, డ్రెస్సింగ్ టేబుల్లు, టేబుల్ల తో పాటు గృహోపకరణానికి సంబంధించిన కట్టె ఫర్నిచర్, టేకు కట్టే ఇలాంటివి పూర్తిగా కాలిపోయాయని దాదాపు 80 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు జీవన్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుడు మాట్లాడుతూ ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇలాంటి అజ్జయిర్ ఎప్పుడు వద్దని బాధితుడుని ఎమ్మెల్యే ఓదార్చారుకార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ సత్యం సాగర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, ఎల్ఐసి కృష్ణయ్య, బి కృష్ణ, నక్క రాములు, మధు గౌడ్ యాదగిరి వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ శ్రీరంగాపురం శ్రీహరి టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ఎస్.కె ఆరిఫ్ ఇర్ఫాన్ అస్లాం వసీం కందికోట శ్రీను బషీర్ శ్రీకాంత్ హమీద్ గంధం సంగాకర గజ్జల విజయ్ శివ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కార్పొరేట్ కళాశాలలో ఆత్మహత్యలు

**● పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు**

**● ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం వద్ద ఆందోళన**




**ఉరవకొండ, ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పలు కార్పొరేట్ కళాశాలలో నానాటికి ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. అయితే ఆత్మహత్యల కు కారకులైన భాగ్యలపై యాజమాన్యాలపై కేసులు నమోదు చేయడంలో, ఆ కళాశాలలను సీజ్ చేయటంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవటం లేదంటూ విద్యార్థి సంఘాలు సమాఖ్య నేతలు తూర్పారబట్టారు. కార్పొరేట్ కళాశాలలకు కొమ్ముకాస్తూ, తాబేదారులుగా వ్యవహరిస్తున్న సంఘటనలు తీవ్రంగా ఖండించారు. చోద్యం చూస్తున్న అధికారిని తక్షణమే సస్పెండ్ చేసి ఆత్మహత్యలపై జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి చే మెజిస్ట్రీరియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిజ నిర్ధారణ కమిటీని వేసి నిజాలను నెగ్గు తేల్చాలని పట్టుబట్టారు. నిజాలు నెగ్గు తేల్చే వరకు తగ్గేదే లేదంటూ ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామంటూ విద్యార్థి సంఘాల నేతలు అధికారులను హెచ్చరించారు. అనంతపురం నగర శివారు ప్రాంతంలో ఎస్సార్ జూనియర్ కళాశాల బాయ్స్ క్యాంపస్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో నుంచి బయటకు వెళ్లి పక్కనే ఉన్న తోటలో చెట్టుకు ఉరి వేసుకొని మరణించడం జరిగింది ఈ మృతి పైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ జిల్లా ఆర్ ఐ ఓ చోద్యం చూస్తున్నారు అంటూ ధ్వజమెత్తారు విద్యాసంస్థలలో శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో నుంచి బయటకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకున్నాడు అంటే విద్యాసంస్థల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందన్నారు ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులను బాధ్యతతో చూసుకోవాల్సిన బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యం పైన లేదా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యాసంస్థల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఐఓ స్పందించి జిల్లాలో వరసగా నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఇంతవరకు ఏ ఒక్క కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.విచారణ జరిపి ఆ నివేదికను పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో ఆర్.ఐ ఓ వ్యవహరిస్తున్నారని తూర్పారబెట్టారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు వంశీ చందు మంజు ఉమా మహేష్ నాని సమీర్ పవన్ సాయి కార్తీక్ యశ్వంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి భీమేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## ఆన్లైన్ గేమింగ్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**పత్తికొండ ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** నేటి సమాజంలో పిల్లలు మొదలు పెద్దల వరకు ఆన్లైన్ మోసాలకు గురై ఇబ్బంది పడుతున్నారని, వాటిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ అర్బన్ సీఐ జయన్న తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్, 09వ తరగతి పిల్లలకు సైబర్ క్రైమ్, సైబర్ నేరాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియోల ద్వారా ఆన్లైన్ మోసాలకు సంబంధించిన చిత్రాలను విద్యార్థులకు చూపారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ఇలాంటి మూసాలకు గురికారాదని సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై జమీర్, ఎంఈఓ రమేష్, పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):**తిరుపతి శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయంలో నూతన ఇండోర్ స్టేడియం హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ బాబు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన మంత్రి లోకేష్ కి రేణిగుంట ఎయిర్పోర్ట్ లో సాదర స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

**● క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలి**

**● నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**





**రాయచోటి ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి , మదనపల్లె డిఎస్పీ శ్రీ. డి.కొండయ్య నాయుడు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు

## సామాన్యులకు కేంద్ర బడ్జెట్లో మొండిచేయి

**● రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీల అంశాలను కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచాలి**




**దేవనకొండ ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సామాన్యులకు మొండి చేయ మిగిలిందని, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా బడ్జెట్ వచ్చిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.వీరశేఖర్,సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా దేవనకొండలో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం మండల నాయకులు యూసుఫ్ అధ్యక్షతన నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 8 వ సారి 50 లక్షల 65,345 కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర విభజన హామీలల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేకపోయారన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, వెనకబడిన జిల్లాల అభివృద్ధికి ప్యాకేజీ పై కూడా బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం విచారకరమని మండిపడ్డారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు వెన్నుదన్నుగా నిలిచిన టిడిపి ప్రజా ప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు అశోక్, రవి,నాగేంద్ర,పాండు, కోదండ, మహాదేవ,మహేష్, శ్రీనివాసులు,గోపాల్,పెద్దయ్య,మహేంద్ర, రాము, అంజి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ లోన్స్‌కు బ్యాంక్ అధికారుల ఇంటర్వ్యూలు

**- 242 దరఖాస్తులకు గాను 59 దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకి హాజరు**

**- వేముల ఎంపీడీఓ మల్లికార్జున్ రెడ్డి**

**వేముల ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** బీసీ కార్పొరేషన్ లోన్స్ కు బ్యాంక్ అధికారుల ఇంటర్వ్యూలు నిర్వహించారని,242 దరఖాస్తులకు గాను 59 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకి హాజరైనట్లు వేముల మండల ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి తెలిపారు.వేముల మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ సభ భవనం యందు బుధవారం ఉదయం సబ్సిడీ రుణాల కొరకై దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. అందులో భాగంగా ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఉన్న బీసీ,ఈడబ్ల్యూఎస్,ఈ బీసీ,కాపు ఒంటరి కులాలకు చెందిన వారు సబ్సిడీతో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా బ్యాంకుల సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించరని, దరఖాస్తు దారుల నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు నకలు కాపీలను పరిశీలించడం జరిగిందన్నారు. తదనానంతరం బ్యాంకుల సిబ్బంది వారు గుర్తించిన వారికి సబ్సిడీతో పలు రకాల రుణాలు పొందేందుకు అర్హులని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి,ఇతర బ్యాంకు ల మేనేజర్లు,అధికారులు మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.




## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (రెవిన్యూ) ఆర్ పి సిసోడియా

**● కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య బ్యూరో ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** బుధవారం ఉదయం మదనపల్లి లో పునరుద్ధరించబడిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (రెవిన్యూ) ఆర్ పి సిసోడియా, వేదమంత్రాల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో సిసోడియా మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో అగ్ని ప్రమాదం జరిగిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చొరవ తీసుకొని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పునరుద్ధరించారని పేర్కొన్నారు. గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 2000 దస్త్రాలు దగ్ధమయ్యాయని, జరిగిన ప్రమాదంపై పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆర్డీవో లను మరియు కొంతమంది సిబ్బందిని అరెస్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు దాదాపు 484 అర్జీలను స్వయంగా తీసుకున్నానని వాటిల్లో దాదాపు 80 శాతం పూర్తయ్యాయని మిగతా అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. డిప్యూటీ తాసిల్దార్ ల కొరత మరియు తాసిల్దార్ ల నియామకం పై మాట్లాడుతూ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా డిప్యూటీ తాసిల్దార్లను త్వరలోనే నియమించడం జరుగుతుందని ప్రమోషన్ల విషయంపై, హైకోర్టులో కేసు జరుగుతోందని త్వరలోనే కేసు పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయాన్ని పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (రెవెన్యూ) ఆర్పి సిసోడియా కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ మండలాల తాసిల్దారులు, పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

**పత్తికొండ ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** పత్తికొండ మండలం పత్తికొండ ఆర్ఎస్కె లో రైతులకు ఉద్యాన శాఖలో జరుగుతున్న పథకాల గురించి వాటి ద్వారా వచ్చు రాయితీల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఏపీఎంఐపి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్ల తోటలో ఉన్న రైతులకి ప్యాక్ హౌస్ కు రెండు లక్షల సబ్సిడీ లభిస్తుందని, ఫాంఫండ్ కు 75 వేల రూపాయలు సబ్సిడీ, ఉల్లి నిల్వ గోడౌనుకు 80వేలు సబ్సిడీ ప్రభుత్వం నుంచి రాయితీ వస్తుందని తెలిపారు. ఈ పథకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. రైతులకు సూక్ష్మ సేద్య పథకం గురించి క్లుప్తంగా తెలియజేశారు. బిందు సేద్యం కు ఎస్సీ ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ ఓసి బిసి రైతులకు 90 శాతం సబ్సిడీతో బిందు సేద్య పరికరాలను అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఐడిసి జయరామిరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి దస్తగిరి, ఉద్యాన విస్తీర్ణ అధికారి నాగసునీల్ కుమార్, ఎంఐఏఓ కాజా, రైతులు మరియు సూక్ష్మ సేద్య పరికరాల డీలర్లు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన మంత్రి నారా లోకేష్

**- మల్టీపర్పస్ ఇండోర్ హాల్ ప్రారంభించిన మంత్రులు**

**- పాల్గొన్న క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** విద్యా శాఖ , ఐ.టి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ , ఆర్టీజీ శాఖ మాత్యులు నారా లోకేష్ శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు సమర్పించారు. వీరి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మరియు యువజన సర్వీసుల శాఖా మాత్యులు మండిపల్లి రాంప్రసాద్, శాప్ డైరెక్టర్ అనిమిని రవి నాయుడు, ఎంఎల్ఏ లు పులివర్తి నాని ఆరని శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, విప్ శ్రీకాంత్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వారు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మల్టీపర్పస్ ఇండోర్ హాల్ ను ప్రారంభించడానికి బయల్దేరి వెళ్లారు.

## త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా యూత్ ఐకాన్ వినయ్ కుమార్‌కు ఘన సత్కారం



**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** (జనస్వరం) : తెలంగాణ రాష్ట్రంలోని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సమతా కుంభ్ 2025 తృతీయ మహోత్సవ వేడుకల్లో యూత్ ఐకాన్ వినయ్ కుమార్ చేసిన సేవలను గుర్తిస్తూ ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి, అహోబిలం జీయర్ స్వామి కలిసి వినయ్ కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ, "స్వామివారి చేతుల మీదుగా సత్కారం పొందడం నా జీవితంలో మర్చిపోలేని ఘట్టం. ఇది నాకు మరింత సేవా ప్రేరణను అందిస్తుంది," అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ, "వినయ్ కుమార్ మరిన్ని సత్కారాలు, పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయన భవిష్యత్తులో మరింత విశేష సేవా కార్యక్రమాలు చేపట్టాలి," అని ఆశీర్వదించారు. సమతా కుంభ్ 2025 తృతీయ మహోత్సవ వేడుకలు భక్తుల సందడి మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**గాలివీడు ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** తూముకుంట గ్రామంలో ఎంపిపి స్కూల్ నందు బుధవారం నాడు రెడ్స్ సంస్థ సి ఎస్ డబ్ల్యూ భారతమ్మ వారి ఆధ్వర్యములో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చెయ్యకూడదని అలా చెయ్యడం వలన ఆరోగ్య సమస్యలతో పాటు చాలా విధాలుగా నష్టపోతామని బాలికల వయస్సు 18సంవత్సరాలు లోపు బాలుర వయస్సు 21సంవత్సరాలు లోపు ఉంటే దానిని బాల్య వివాహం అంటారు బాల్య వివాహం చేస్తే తల్లి తండ్రులపైన మరియు బంధువుల పైన రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది మీ చుట్టు ప్రక్కల ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి తెలియజేయాలని చెప్పడం జరిగింది అదేవిధంగా పాఠశాల ముఖ్య ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్న పిల్లలకు వివాహం చేయడం వలన శా రీరకంగా, మానసికంగా, ఆరోగ్య పరంగా, విద్య పరంగా చాలా నష్ట పోతారని తెలిపారు అలాగే బాల్య వివాహ రహిత ప్రతిజ్ఞ అందరిచేత చేయించడం జరిగింది.



# మహిళా హత్య కేసులోని ముద్దాయిని రిమాండ్‌కు తరలింపు

**• ఆర్కే వ్యాలీ సీ.ఐ ఉలసయ్య, మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్‌లు**

**• మృతురాలి బంగారు ఆభరణాలను ముద్దాయి నుంచి స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**వేముల ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** వేముల మండల పరిధిలోని స్థానిక కేకే కొట్టాల గ్రామానికి చెందిన శింగంశెట్టి సుబ్బరాయుడు భార్య శింగంశెట్టి పద్మావతి (54) హత్య కేసులోని ముద్దాయి అయినటువంటి అదే గ్రామానికి చెందిన శింగంశెట్టి రమేష్ (27) ను అరెస్టు చేసి బుధవారం సాయంత్రం రిమాండ్ కు తరలించినట్లు ఆర్కే వ్యాలీ సి.ఐ ఉలసయ్య మరియు వేముల మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ లు తెలిపారు.అందులో భాగంగా వారు మాట్లాడుతూ...ఫిబ్రవరి 02 వ తేదీ ఉదయం సుమారు 10 గంటల సమయంలో మృతురాలు పద్మావతి గ్రామ సమీపంలోని శీను పొలంలో ఎనుముల మేపుకొనుటకు వెళ్ళగా ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసి,తలపై బలమైన గాయాలు చేసి చంపి పడివేశారని, మృతురాలి పెద్ద కూతురు గోగుల దివ్య మరియు భర్త వెంకటా ప్రసాద్ ల ఫిర్యాదు మేరకు తాము కేసు నమోదు చేశామని,అయితే ఈ కేసుపై కడప జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పులివెందుల డిఎస్పి ఆధ్వర్యంలో ఆర్కే వ్యాలీ సీ.ఐ ఉలసయ్య మరియు మండల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ లు బృందాలుగా ఏర్పడి ముద్దాయి ఆచూకీ కొరకు విచారిస్తుండగా...ముద్దాయి రమేష్ గురించి మరియు అతని కుటుంబం గురించి మృతురాలు గ్రామం నందు అసభ్యంగా మరియు అవమానకరంగా మాట్లాడుతుందని,అందువలన ముద్దాయి రెండో పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ముద్దాయి రమేష్ కి ఎవరు కూడా అమ్మాయిని ఇవ్వడానికి ముందుకు రాకుండా సంకోషిస్తున్నారని, ఈ సమస్య పరిష్కారం అవ్వాలంటే మృతురాలుని చంపాలని ముద్దాయి రమేష్ నిర్ణయించుకొని, ఏనుముల మేపుకొనుటకు వెళ్లిన మృతురాలిని ఉదయం సుమారు 11:30 గంటల ప్రాంతంలో ముద్దాయి పథకం ప్రకారం చేతులకు ప్లాస్టిక్ గ్లాస్ ధరించి తలపై బండరాళ్లతో దాడి చేసి చంపినట్లు తెలిపారు.అయితే ఈ విషయంలో ముద్దాయి కేసును పక్కదారి పట్టించేందుకు ఆమె ధరించిన బంగారు ఆభరణాల కోసం మాత్రమే ఈ హత్య చేశారనుకోవాలనే విధంగా బంగారు గొలుసు మరియు కమ్మలను లాక్కొని వెళ్లి తప్పించుకుని తిరుగుతున్నాడన్నారు. అయితే ఈ కేసును పోలీసులు చేధించి మృతురాలిని హత్య చేసిన ముద్దాయిని అరెస్టు చేసి అతడు వద్ద ఉన్న బంగారు గొలుసు మరియు కమ్మలను స్వాధీనం చేసుకొని అనంతరం ముద్దాయిని రమేష్‌ని రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు.

## సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయం: ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**• సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు**

**• ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం**

**• హెచ్ ఎఫ్ సి వి ఫౌండేషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్**



**కూకట్పల్లి ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకర్గం పరిధిలోని కేపీ హెచ్ బి బస్టాప్ సమీపంలోని పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురయిన బాధితుల సమస్యలను పరిష్కరించడం,ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె చెందిందిన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని, సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షునిగా అల్లం ప్రభాకర్

**• నామా నర్సింహరావు ఎన్నిక చెల్లదు**









**సూర్యాపేట ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** హుజూర్ నగర్ కేంద్రంలో ఈ నెల 16 న సూర్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించి, రిటర్నింగ్ అధికారి ప్రకటించిన విధంగా కొత్త ఆఫీస్ బేరర్లు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు వార్తా పత్రికల ద్వారా తెలుసుకున్నామని అట్టి ఎన్నిక చెల్లదని జిల్లా కబడ్డీ అసోసియేట్ అడహాక్ కమిటి ఛైర్మన్ భూలోకరావు ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట కబడ్డీ జిల్లా అసోసియేషన్ తెలంగాణ కోసం కబడ్డీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 న మండల కో–ఆపరేటివ్ జూనియర్ కళాశాల, కోదాడలో ఎటువంటి జనరల్ బాడీ మీటింగ్ ఎన్నికలను నిర్వహించలేదని తెలిపారు. ఎటువంటి సమావేశాలు , ఎన్నికలను నిర్వహించడానికి అధికారులు ప్రభుత్వ అడహాక్ కమిటీని అనుమతించనందున, జిల్లా కమిటి సభ్యులకు ఎన్నికలను కొనసాగించవద్దని రిటర్నింగ్ స్థానిక ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా లేదని అడహాక్ కమిటీ తెలియజేసింది. **జిల్లా కబడ్డి కమిటి రద్దు చేయడం పట్ల హర్షం..** కబడ్డీ క్రీడాకారులకు ఎటువంటి సమాచారం లేకుండా ఎర్పాటు చేసిన సూర్యాపేట కబడ్డీ నూతన కమిటినీ రద్దు చేయటం పట్ల సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న తుంగతుర్తి , సూర్యాపేట సూర్యాపేట, కోదాడ , హుజుర్ నగర్ నియోజక వర్గాల వివిధ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు జాజుల యాదగిరి, వీరన్న, బాలెంల రమేష్, బాగ్దాద్, లింగారెడ్డి,సీనియర్ క్రీడాకారులు శివనాథ్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, వెంకట్ గౌడ్, చిలుకూరుసాగర్ లు హర్షం ప్రకటించారు.

## ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ను పొందిన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం



**మదనపల్లి ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ను అందుకుంది. రెవెన్యూ, సాధారణ పరిపాలన, విపత్తు నిర్వహణ తదితర పాలనా విషయాలకు సంబంధించి, ఐఎస్ఓ 9001:2015 ప్రమాణాలను అనుసరిస్తూ, నాణ్యతతో కూడిన సేవలను ప్రజలకు అందించడాన్ని హైదరాబాదుకు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గుర్తిస్తూ.... మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి 17 ఫిబ్రవరి 2025న, ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ను అందించింది. బుధవారం ఉదయం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి మదనపల్లి కు విచ్చేసిన ఆర్ పి సిసోడియాకు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అందుకున్న ప్రతిష్టాత్మక ఐఎస్ఓ 9001:2015 ఫోటో ఫ్రేమును అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లను ఆర్ పి సిసోడియా, ప్రత్యేకంగా అభినందించారు.

## మెగా డీఎస్సీనీ వెంటనే విడుదల చేయాలని డి.ఆర్ వోకి వినతిపత్రం అందజేసిన ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్



**రాయచోటి ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** డీ ఎస్సీ నీ వెంటనే విడుదల చేయాలఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు డి.రాజశేఖర్లు మాట్లాడుతూ అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు .ఎన్నికల ప్రచారంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, సూపర్ సిక్స్ లో హామీ లలో ప్రకటించారు. ముఖ్యంగా ఖాళీగా ఉన్న 16,317 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత 16,317 పోస్టులకు గాను, 11,062 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇస్తామని ఫైల్ పై మొదటి సంతకం చేసారు. తదనంతరం టెట్ పరీక్ష కూడా నిర్వహించి , టెట్ పరీక్ష ఫలితాలు విడుదలైన మరుసటి రోజే మెగా డి ఎస్సీ కి సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేస్తామని తెలిపారు అప్పటినుంచి, ఇప్పటి వరకూ డి ఎస్సీ ఊరీసే లేదని తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అంశాన్ని సాకుగా చూపుతూ డి ఎస్సీ నీ కాలయాపన చేయడమనేది అభ్యర్థులను వంచించడమే అవుతుంది. ఇప్పటికే అభ్యర్థులు కోచింగ్ సెంటర్లు లో వేలకు వేల రూపాయలను ఖర్చు చేస్తూ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.

# ఎక్సైజ్ నేరాలపై సమీక్ష

**• డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**

**ఉరవకొండ ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ శ్రీ %ూ%. నాగమద్దయ్య ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలను ఆయన సమీక్షించారు, సిబ్బంది పనితీరు సమీక్షించారు. తదుపరి విడపనకల్ గ్రామం నందు వైన్ షాపు నందు తనిఖీ నిర్వహించారు. అనంతరం విడపనకల్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ మరియు డొనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ పోస్ట్ పనితీరు సమీక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు, చెక్పోస్ట్ నందు సీసీ కెమెరాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీమతి రేవతి ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఇన్స్పెక్టర్ కవిత మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కై ప్రచారము నిర్వహించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ. రాబోతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్య వేత్త నరేందర్ రెడ్డి గారికి అవకాశం కల్పించాలి. దశబ్ద కాలాల నుండి మనందరం ఈ జగిత్యాల వాసులం అందరం కలిసి ఉన్న వారిమి. నా ప్రజా జీవితం నాలుగు దశాబ్దాలు గడుస్తుంది ఆనాటి నుండి ఈనాటి వరకు మన అందరం కూడా వివిధ దశలలో కలిసి పనిచేశాం. గత శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా మీరందరూ కూడా నాకు అండగా నిలిచి ఒక ఆత్మస్థైర్యాన్ని నింపి మా ప్రాంత వాస్తవుడు మా సమస్యలు తెలిసినవాడు మా విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యల గురించి స్పందించగలిగే అనుభవం ఉన్నటువంటి వారు అని నాకు అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచినప్పటికీ ఆనాటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయాలకు అతీతంగా కొనసాగింది మొదటి కౌంటింగ్ లోనే గెలుపొందా. రాజకీయంగా అందరం కూడా ఎప్పుడు ఆశించిన ఫలితం పొందడం కానీ ప్రజా జీవితంలో నేను ఏ హోదాలో ఉన్న ప్రజా సేవకు ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడే విధంగా బాధ్యతగా నా కర్తవ్యం నిర్వహించాను. నా ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవీకాలంలో శాసనమండలిలో ప్రతి సమస్యపై ప్రసంగించాను. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశాను. ఆ స్థానాన్ని భర్తీ చేసే అభ్యర్థి విద్య వేత్త నరేందర్ రెడ్డి అయితేనే న్యాయం జరుగుతుంది. విద్యావేత్త ఉద్యోగ నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి నరేందర్ రెడ్డి. ఆనాడు విద్య కోసం గుంటూరు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి టిఆర్ఎస్ కార్యనిర్వాహన అధ్యక్షుడు కేటీఆర్ సైతం గుంటూరులో విద్యను అభ్యసించారు. తదుపరి తెలంగాణ ప్రాంతంలో ప్రైవేట్ సెక్టార్ కళాశాలలో అత్యధిక ఫీజులతో ఉండడం ఆనాడు కుటుంబాలకు ఆల్ ఫోర్స్ కళాశాల నిర్వహించి మంచి విద్యను మధ్యతరగతి కుటుంబాలకు అందించిన వ్యక్తి నరేందర్ రెడ్డి అది మనందరికీ తెలిసిన విషయం. ఏ రాజకీయ పార్టీలను అభ్యర్థుల గురించి నేను





మాట్లాడ దలుచోకోలేదు మనకు ఏ అభ్యర్థి పనిచేస్తారో ఆలోచన చేయండి విద్యావేత్త అయిన నరేందర్ రెడ్డి సమర్ధవంతుడు. విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యలపై తాను రాబోయే శాసనమండలి సమావేశాలు మరోసారి చర్చిస్తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి నా బాధ్యతగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. %హా ్రా ా% మరియు సర్వీస్ నిబంధనలు %ూ = జ% ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి 2023 రావలిసిన %ూ = జ% ఇంకా రాలేదు అని తెలిపారు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం (1 )ఒక %ూ = జ% ఇవ్వడం జరిగింది మిగిలిన %ూ = జ% ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత. %ూ = జ% కి సంబంధించిన అంశం తాను తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను పి ఆర్ సి ప్రకటింప చేయబడే విదంగా తాను శాసన మండలిలో మాట్లాడుతాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అన్నారు. పిఆర్ సి తో పాటు డి ఎ గాని ఈ హెచ్ ఎస్ ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం క్యాష్ లెస్ ప్రభుత్వం రాజ్యాంగపరంగా కల్పించిన హక్కు విద్య వైద్యం అన్నారు. నిరుపేద వర్గాల వారందరికీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ లో 10 లక్షల వరకు వైద్యం అందిస్తుంది. ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు కూడా వైద్య సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది మీపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వైద్య సదుపాయం కల్పించి బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది ఈ బాధ్యత నేను తీసుకుంటానన్నారు. నాకున్న ఈ కొద్ది సమయంలో ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు విశ్రాంతి ఉద్యోగస్తులకు అందరికీ సంబంధించి ఏ విధంగానైతే రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందో ఉద్యోగులకు ఉపాధ్యాయులకు విశ్రాంతి ఉద్యోగస్తులకు 10 లక్షల రూపాయల వరకు క్యాష్ లెస్ వైద్య సదుపాయం అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను అది నా బాధ్యత అన్నారు. గత ప్రభుత్వం 317 జీవో 4 జోన్లుగా విభజించడంతో ఉద్యోగస్తులు ఆత్మహత్య చేసుకున్నారు. మన ప్రాంతంలో భీంగల్ గ్రామ ఉపాధ్యాయురాలు గాంధారి గ్రామానికి బదిలీ చేయడంతో ఉద్యోగ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడింది. నూతన ప్రభుత్వం 317 అంశాన్ని పరిష్కారానికి కమిటీ వేసింది. ఉమ్మడి పది జిల్లాల వారిగా జోన్లు ఏర్పాటుకు ఆలోచన జరిపింది. సంవత్సర కాలం గడుస్తున్న 317 జీవో పరిష్కారం కాలేని విషయం వాస్తవం ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారు. గత ప్రభుత్వంలో టెట్ పరీక్ష నిర్వహించలేక పోయింది ఈ అంశంపై నేను అప్పుడు అసెంబ్లీలో ప్రశ్నిస్తే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి టెట్ అంటే కూడా ఏంటో తెలియక జీవన్ రెడ్డి ఏదో అంటున్నారు ఆ టెట్ అంటే ఏంటో చూడండి అని సంబంధిత మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి తెలపడం జరిగిందన్నారు. కానీ నూతన ప్రభుత్వం టెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. నేను ఏ హోదాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తన చివరి క్షణం వరకు ప్రజా సేవలో ఉంటా తనకు ఉన్న అనుభవం ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడతానన్నారు.

## హలీం స్టాల్స్ ఏర్పాటుకు అనుమతి ఇప్పించండి

### - ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** నగరంలోని ముకరంపుర గ్రాండ్ హెరీటల్ ఎదురుగా ఉన్న మల్టీపర్పస్ పార్క్ ఆవరణలో.. పలు ప్రాంతాల్లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హలీం స్టాల్స్ ఏర్పాటు కోసం వ్యాపారుల సౌకర్యార్థం అనుమతి ఇప్పించాలని ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, జిల్లా మంత్రి, పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు, జిల్లా కలెక్టర్, సిపిలకు ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. వ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటిస్తూ హలీం స్టాళ్లను ఏర్పాటు చేసుకోని, అధికారులకు సహకరిస్తారని, ప్రభుత్వ సూచనలను, ట్రాఫిక్ నియమాలను పాటిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రాత్రి వేళల్లో టీ స్టాళ్లకు, హెూటళ్లకు, ఐస్ క్రీమ్ పార్లర్లకు, కిరాణం షాపులకు, మిల్క్ హౌస్ లు తెరిచి ఉండేటట్లు అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకు బీజేపీ ప్రచారం



**జగిత్యాల,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం నాయకురాలు భోగ శ్రావణి, బీజేపీ మండల అధ్యక్షుడు భాయ్ లింగారెడ్డి. ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు బాయి లింగ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి అని కోరడం జరిగింది. మరియు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపియగలరని కోరారు. ఈ గెలుపు తో రానున్న స్థానిక సంస్థలలో బీజేపీ పార్టీ విజయం కాయమని నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వం లో అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుంది అన్నారు,ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం నాయకురాలు భోగ శ్రావణి, మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు,

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా ధర్మ పరిరక్షకుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**జగిత్యాల,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** విదేశీయ, విధర్మీయ పాలనను అంతమొందించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ధర్మ ధ్వజానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీత విద్యాలయం వద్దకు చేరుకొని ధర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి, శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా చిట్ల గంగాధర్ మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన మొగల్ సామ్రాజ్యాన్ని, ఆదిల్ షాహి, రాజ్యాన్ని ఎదిరించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన వీర యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. అతి సామాన్య కుటుంబంలో జన్మించిన శివాజీ తోటి గిరిజనులైన మావళీలలో దేశభక్తిని, స్వరాజ్య భావనను నింపి ప్రపంచంలోనే అతి శక్తివంతమైన సైన్యంగా తీర్చిదిద్దిన వ్యక్తి శివాజీ అన్నారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం, పరిపాలన దక్షత, యుద్ధ నైపుణ్యం వంటి గుణాలలో శివాజీకి సాటి ఎవరూ లేరని అన్నారు. శివాజీ స్ఫూర్తిని చాటి చెప్పడం కోసం ప్రతి సంవత్సరం శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుక



**మల్లంపల్లి ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** మల్లంపల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మ రక్షకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ల్యాద శ్యామ్ రా వు హుస్సేన్ పల్లి గోపి షాపూర్ మహేందర్ షాపూర్ కమలాకర్ ఇటీకాల కర్ణాకర్ ల్యాద లక్ష్మణ్ అంబరకొండ లింగరావు తిప్పరపు సురేష్ కూడ్తాల రాజేందర్ వనమా శ్రీనివాస్ పొనుగోంటి రవి కత్తి హరీష్ గౌడ్ దాసరి వెంకటేష్ యాదవ్ గొట్టిముక్కుల నరేష్ బైకని మహేందర్ యాదవ్ కొండా యుగే%శీ%ధర్ కందునూరి సాయి పటేల్ తోగారు శివపటేల్ గొట్టిముక్కల రాకేష్ శర్మ హిందూవులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల అదుపులో పలువురు గంజాయి విక్రేతలు విక్రయించిన వినియోగించిన చట్టప్రకారం కఠిన చర్యలు డి ఎస్పీ రఘు చందర్

**జగిత్యాల,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** గంజాయి అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో ఐదుగురు గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. బుధవారం సాయంత్రం రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించి నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. జగిత్యాల రూరల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కండ్లపల్లి శివారులో గంజాయి కలిగి ఉన్న 1 మానుక కులదీప్ 21 (జగిత్యాల గాంధీ నగర్) 2 బొక్కనపల్లి పవన్ కుమార్ 20 జగిత్యాల రూరల్ మండలం (గుట్రాజుపల్లి) 3 మగ్గిడి రాకేష్ 21 జగిత్యాల టౌన్ కు చెందిన వీరిని పట్టుకొని వారి వద్ద నుండి 130 గ్రాముల నిషేధిత గంజాయి మూడు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. అదే విధంగా బుధవారం మధ్యాహ్నం రఘురాముల కోట శివారులో గంజాయి కలిగి ఉన్న జగిత్యాలకు చెందిన కోరేపు సాయి 22 ,జగిత్యాల మార్కండేయ నగర్ కు చెందిన ఆనుమల్ల లోకేష్ కుమార్ 25 లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విక్రేతలు ఉట్నూర్ లోని ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుక్కొని వారి జల్సాల డబ్బుల కోసం ఇక్కడ యువకులకు అమ్ముతున్నారని సమాచారం మేరకు వారి వద్ద నుండి 1211 గ్రాముల నిషేధిత గంజాయి రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీన పరుచుకున్నారన్నారు. సమాచారం తెలిసినవారు పోలీసులకు తెలపాలన్నారు. నిషేధిత గంజాయిని విక్రయించిన, వినియోగించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ,రూరల్ ఎస్సై ఎన్. సధాకర్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్, ఉమర్, మోహన్, శ్రీనివాస్ లను డీఎస్పీ రఘు చందర్ అభినందించారు.




## ముతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం

### - యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్య

**ములుగు జిల్లా ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బందెల అరుణ కుటుంబానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు బందెల అరుణ కుటుంబ ఆర్థిక సమస్యలను యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ దానసరి సూర్యాకు వివరించడం జరిగింది వెంటనే సూర్య 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించమని పంపించారు ఇలాగే ఊరిలో ఎలాంటి అవసరం ఉన్న నన్ను సంప్రదించగలరని సూర్య హామీ ఇవ్వడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు తల్లిని మించిన తనయుడు మంచి మనసున్న మారాజు సూర్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం లేదు...

### - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్,ఫిబ్రవరి 19(తెలుగు వెలుగు):** అధికార పార్టీ కాంగ్రెస్ యదేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తుంది.ఫామ్ 4 లో పొందుపరిచిన విధంగా కాకుండా బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లు మార్చి సీరియల్ నెంబర్ ను తారుమారు చేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేస్తున్న తనకు సీరియల్ నెంబర్ 11 కెటాయించారు.ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో అభ్యర్థుల డాటాకు ప్రైవసీ లేదు.వ్యక్తిగత వివరాలు వెబ్ సైట్ లో బహిర్గతం కావడం సైబర్ క్రైమ్ కిందకు వస్తుంది.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలి.... రాష్ట్ర ఎన్నికల అధికారులను వెంటనే మార్చాలి... కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం - సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# భార్యకు మేసేజ్ లు పంపాడని కుడి చేతిని నరికేశారు



**ఏలూరుజిల్లా:**ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న ఒక హత్యకు సంబంధించిన మిస్టరీ వీడింది. నిడమర్రు మండలం బావాయిపాలేనికి చెందిన 26 ఏళ్ల ఏసురాజు కనిపించకుండా పోయాడు. ఈ మిస్టరీని ఛేదించే క్రమంలో పోలీసులు అతడి కుడి చేతిని గుర్తించారు. కుడి చేయి లభించినా.. అతడి డెడ్ బాడీ మాత్రం దొరకలేదు. ఈ హత్యకు ప్రధాన కారణం వివాహేతర సంబంధమేనని తెలుస్తోంది.ప్రియురాలి భర్త.. మామలే ఏసురాజును హత్య చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వీరికి మరో వ్యక్తి కూడా సహకరించినట్లుగా తెలుస్తోంది. తాజాగా ఏసురాజు కుడి చేతిని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో హత్యకు బాధ్యులుగా భావిస్తున్న ముగ్గురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు. అయితే.. ఈ సమాచారం బయటకు వెల్లడించనట్లుగా తెలుస్తోంది. ప్రాథమిక సమాచార సేకరణలో భాగంగానే ఈ అరెస్టును ఇంకా చూపించలేదని చెబుతున్నారు.అనధికారికంగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఏసుబాబు ఒక వివాహితతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని.. ఈ విషయాన్ని తెలుసుకున్న సదరు భర్త.. పలుమార్లు ఏసురాజును పద్ధతి మార్చుకోవాలని చెప్పినట్లుగా తెలుస్తోంది. అయినప్పటికీ అతడి తీరులో మార్పు రాలేదు. దీంతో భరించలేని ఆవేశానికి గురైన భర్త.. మామతో కలిసి అతడ్ని హతమార్చినట్లుగా తెలుస్తోంది. ఇటీవల (శనివారం) అత్తింట్లో తన భార్యతో ఏసు రాజు ఉన్న విషయాన్ని తెలుసుకున్న భర్త భరించలేకపోయాడు.ఈ విషయాన్ని తన తండ్రికి తెలియజేశాడు. వీరిద్దరు కలిసి మరొకరి సాయాన్ని తీసుకొని.. ఏసురాజును బావాయిపాలెనికి తీసుకొచ్చారు. ఆమెకు తరచూ మెసేజ్ పంపే కుడి చేతిని పదునైన కత్తితో సగానికి నరికేసి.. పంట కాలువలో అతడ్ని పడేసి ముగ్గురు పరారయ్యారు. తీవ్రమైన రక్తస్రావంతో ఏసురాజు చనిపోయి ఉంటాడని పోలీసులు భావి స్తున్నా రు. మరింత సమాచారం కోసం పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురిని విచారిస్తున్నారు.

# జైల్లో వంశీ ఒంటరిగా ఉన్నారు.. అసిస్టెంట్ ను ఇవ్వాలంటూ పిటిషన్!



**విజయవాడ:**ఒకటి కాదు రెండు కాదు తీవ్రమైన పలు ఆరోపణలతో వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేయటం.. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా జైల్లో ఉండటం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తన అరెస్టు అక్రమంగా జరిగిందని.. తనపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదంటూ వంశీ తరఫు లాయర్లు కోర్టుకు వాదనలు వినిపిస్తున్నారు. అంతేకాదు.. వంశీకి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని.. జైల్లో ఆయనకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.మిగిలిన వసతులు సంగతి ఎలా ఉన్నప్పటికి.. ఒక వినతి మాత్రం అందరిని ఆకర్షిస్తోంది. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న వంశీకి బోలెడు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని పేర్కొన్న పిటిషన్ లో మరిన్ని అంశాల్ని ప్రస్తావించారు. కరోనా వేళ నుంచి వంశీకి బ్రీతింగ్ సమస్యలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. అంతేకాదు.. టెయిల్ బోన్ గాయంతో బాధ పడుతున్నారని.. ఈ కారణంగా నేల మీద కూర్చోవటం.. పడుకోవటానికి కష్టంగా ఉన్నట్లుగా పేర్కొన్నారు. అందుకే వెంటనే బెయిల్ ఇవ్వాలని కోరారు.

బెయిల్ ఇచ్చే లోపు.. జైల్లో ఉన్న వంశీకి టాయిలెట్.. బెడ్.. ఇంటి నుంచి ఆహారం.. మందుల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అంతేకాదు.. జైలు బ్యారక్ లో ఒంటరిగా ఉన్న వంశీ.. మానసికంగా ఇబ్బంది పెడుతున్నట్లుగా బెయిల్ పిటిషన్ లో పేర్కొన్నారు. అందుకే.. జైలు గదిలో వంశీకి అసిస్టెంట్ గా ఒకరిని ఏర్పాటు చేయాలని కోరటం ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని తమ కస్టడీకి ఇవ్వాలంటూ విజయవాడ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తాజా కేసులో వంశీని.. అతడి అనుచరుల నుంచి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని.. పది రోజులు తమ కస్టడీకి అప్పజెప్పాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మిగిలిన సౌకర్యాలు ఓకే అనుకున్నా.. జైల్లో ఒంటరిగా ఉండకుండా అసిస్టెంట్ సాయం కోరిన వైనం ఆసక్తికరంగా మారింది.

# ఇదో సిత్రం ఢిల్లీ సీఎం తేలకున్నా.. ప్రమాణస్వీకారం ముహుర్తం ఫిక్స్!



**ఢిల్లీ :**జాతీయ పార్టీలతో వచ్చే తంటా ఇదేనేమో? అసెంబ్లీ ఎన్నికలు పూర్త.. వాటి ఫలితాలు వెల్లడైన తర్వాత కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిని తేల్చేందుకు తీసుకునే సమయం చూసినప్పుడు చిరాకు వచ్చేస్తుంటుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై దగ్గర దగ్గర పది రోజులు పూర్త య్యాయి. ఇప్పటికి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా నిర్ణయించలేదు బీజేపీ అధినాయకత్వం.ఫలితం వెల్లడైన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనకు వెళ్ల టం.. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ సీఎం ఎంపిక ఆలస్యమ వుతుందని చెబుతున్నారు. నిజానికి.. ఎన్నికల ఫలితాల మీద బీజేపీకి నమ్మకం ఉంది. ఈసారి తాము తప్పక విజయం సాధిస్తామన్న ధీమాను ఆ పార్టీ అధినాయకత్వం ప్రదర్శిస్తోంది. అందుకు తగ్గట్లే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు.. ఎన్నికల ఫలితాలు అలానే ఉన్నాయి. అలాంటప్పుడు ఎన్నికల్లో విజయం సాధిస్తే.. ముఖ్యమంత్రిగా ఎవరిని డిసైడ్ చేయాలన్న దానిపై బీజేపీకి క్లారిటీ లేకుండా ఉండదు కదా?అనూహ్య పరిణామాలు చోటు చేసుకొని.. ముఖ్యమంత్రి ఎంపిక పీటముడి పడినట్లైయితే అదో పద్ధతి. ఈ రోజు ఉన్న పరిస్థితికి మోడీషాలు ఎవరిని డిసైడ్ చేస్తే వారే ముఖ్యమంత్రి. పల్లెత్తు మాట అనటానికి.. తమ అభిప్రాయాన్ని ఓపెన్ గా వెల్లడించే పరిస్థితే లేదు. అలాంటప్పుడు ముఖ్యమంత్రిని ఎంపిక చేసి.. ప్రమాణస్వీకారం చేయిస్తే సరిపోతుంది కదా? అలా ఎందుకు జరగదు? అన్నది ప్రశ్న.ఆసక్తికరమైన అంశం ఏమంటే.. మంగళవారం నాటికి ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న అంశాన్ని నిర్ణయించింది లేదు. కానీ.. ఎంపిక చేయని ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే తేదీ.. ముహుర్తం కూడా నిర్ణయించేయటం గమనార్హం. తాజాగా బీజేపీ వర్గాలు వెల్లడిస్తున్న సమాచారం ప్రకారం.. ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం ఈ నెల 20న (గురువారం) సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని ప్రకటించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు బీజేపీ 48 స్థానాల్ని సొంతం చేసుకోవటం తెలిసిందే. మొత్తంగా చూస్తే.. ముఖ్యమంత్రి ఎవరో డిసైడ్ కాలేదు కానీ.. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే టైం మాత్రం ఫిక్స్ అయ్యిందన్న మాట.

# విమానానికి తప్పిన ముప్పు



**హైదరాబాద్ :** శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో మంగళవారం ఉదయం పెనుప్రమాదం తప్పింది. ఓ కార్గో విమానానికి ల్యాండింగ్ సమస్య తలెత్తడంతో అధికారులు ఆందోళనకు గురయ్యారు. అయితే పైలట్ అప్రమత్తతో విమానం సేఫ్‌గా దిగగా.. అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ విమానాలకు అనుమతులు కా సేపు నిలిపివేశారు.చెన్నై నుండి హైదరాబాద్‌కు వస్తున్న బ్లూడార్ట్ కార్గో విమానానికి ల్యాండింగ్ గేర్ సమస్య తలెత్తింది. పైలట్ అప్రమత్తమై అత్యవసర ల్యాండింగ్‌కు ఎయిర్‌పోర్టు అధికారుల అనుమతి కోరాడు. వెంటనే అధికారులు స్పందించి ఇతర అంతర్జాతీయ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ ను నిలిపివేశారు.దీంతో.. ఎటువంటి అవాంతరాలు లేకుండా, పైలట్ విమానాన్ని సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ చేయగలిగారు.

# ఎవరీ జ్ఞానేష్ కుమార్?

**తమిళనాడు:**భారత ఎన్నికల సంఘానికి కొత్త సారథిగా జ్ఞానేష్ కుమార్ ఎంపికయ్యారు. అదే సమయంలో ఎన్నికల కమిషనర్ గా వివేక్ జోషి నియమితులయ్యారు. సోమవారం అర్థరాత్రి 2 గంటల ప్రాంతంలో రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. ఉత్తర్వుల ప్రకటన వెలువడటానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేత్రత్వంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో సభ్యులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ.. కేంద్ర మంత్రి అమిత్ షా.. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు సభ్యులుగా ఉన్నారు.

చీఫ్ ఎన్నికల కమిషనర్ (సీఈసీ).. ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవులకు ఎంపిక చేయాల్సిన పేర్లపై చర్చలు జరిపారు. చివరకు సారథిగా జ్ఞానేష్ కుమార్.. ఎన్నికల కమిషనర్ గా వివేక్ జోషిల ఎంపిక నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా చెబుతున్నారు. అయితే.. కొత్త చట్టం ప్రకారం సీఈసీని నియమించటంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్ పై ఈ నెల 19న సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సుప్రీం విచారణ ముగిసే వరకు కొత్త సీఈసీ నియామకంపై నిర్ణయాన్ని వాయిదా వేయాలని కమిటీలో సభ్యుడైన రాహుల్ గాంధీ సూచన చేసినట్లుగా చెబుతున్నారు. అయితే..అందుకు భిన్నంగా ఎంపిక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.



దీంతో.. తాము ఎంపిక చేసిన పేర్లను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేశారు. అందుకు ఆమె ఓకే చెప్పటం.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనలు వెలువడ్డాయి. ఈసారి ఎంపికలో ప్రత్యేకత ఏమంటే.. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం చేపట్టిన మొదటి ఎంపికగా దీన్ని చెప్పాలి. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం సారథిగా ఉన్న రాజీవ్ కుమార్ పదవీ కాలం ఈ రోజు (మంగళవారం)తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎంపికల కమిటీ ఢిల్లీలోని ప్రధాని కార్యాలయంలో భేటీ అయ్యింది.తాజా ఎంపికకు సంప్రదాయాన్నే ఫాలో అయినట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు ఎన్నిక కమిషన్ లో ఎవరైతే సీనియరో.. వారికే చీఫ్ పదవిని కట్టబెడుతుంటారు. ఇదే విధాన్ని ఇప్పుడు కూడా ఫాలో అయ్యారని చెప్పాలి. రాజీవ్ కుమార్ తర్వాత అత్యంత సీనియర్ జ్ఞానేష్ కుమార్. అందుకే ఆయనకు ఈ పదవిని ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. ఆయన చీఫ్ గా ఎంపిక కావటంతో ఆయన స్థానం ఖాళీ అయ్యింది. అందుకే వివేక్ జోషిని ఎంపిక చేశారు.ఇక.. జ్ఞానేష్ కుమార్ విషయానికి వస్తే ఆయన కేరళ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి. 1988 బ్యాచ్ కు చెందిన వారు. ప్రస్తుతం ఆయన వయసు 6 1 ఏళ్లు. ఆయన ఈ పదవిలో 2029 జనవరి 26 వరకు కొనసాగుతారు. ఆయన కెరీర్ మొత్తంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన సందర్భం ఒకటి ఉంది. అదే 2019లో కేంద్ర ప్రభుత్వం (మోడీ సర్కారు) అధికరణం 370 కోసం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బిల్లును రూపొందించటంలో ఆయనదే కీలక పాత్ర.

అప్పట్లో ఆయన కేంద్ర హోంశాఖలో సంయుక్త కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు అత్యంత సన్నిహితులుగా పేరుంది. ఆ తర్వాత ఆయన సహకార శాఖ కార్యదర్శిగా 2024 జనవరిలో రిటైర్ అయ్యాక.. ఎన్నికల కమిషనర్ గా నియమితులయ్యారు. ఆయన హయాంలోనే బిహార్.. తమిళనాడు.. పుదుచ్చేరి.. పశ్చిమ బెంగాల్.. అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# కిడ్నీ రాకెట్ నిందితుడు విదేశాలకు జంప్?



**హైదరాబాద్:**సంచలనంగా మారిన కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాననిందితుడు విదేశాలకు పారిపోయాడా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పవన్ అలియాస్ లియోన్ ఉరఫ్ కిషోర్.. విదేశాలకు వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. మూడు వారాలుగా అతడి ఆచూకీ లభించకపోవటంతో అతను విదేశాలకు పరారై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరూర్ నగర్ పోలీసులు తాజాగా లుకౌట్ సర్క్యులర్ ను జారీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా పేదలకు డబ్బులు ఆశ చూపించి.. కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయించటంలో పవన్ కీలక సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. పేదల్ని కిడ్నీ ఇచ్చేలా ఒప్పించటం.. కిడ్నీ అవసరమైన వారిని గుర్తించటం.. ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన వైద్యుల్ని ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించటం.. సరూర్ నగర్ లోని అలకానంద ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించటం లాంటి అన్ని అంశాలకు ఇతడే కీలకసూత్రధారిగా భావిస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ కేసుకు సంబంధించి రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి మధ్యవర్తిగా వ్యవహరించిన విశాఖకు చెందిన లక్ష్మణ్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇతడే హైదరాబాద్ కు చెందిన డాక్టర్ అవినాశ్ ను సంప్రదించి.. కిడ్నీ ఆపరేషన్లు చేసేలా ఒప్పించాడు. అనంతరం 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు సైదాబాద్ లోని జనని ఆసుపత్రిలో నలభై వరకు ఆపరేషన్లు నిర్వహించారు.ఇదే సమయంలో డాక్టర్ అవినాశ్ కు పవన్ పరిచయమయ్యాడు. జనని ఆసుపత్రిని మూసేసిన తర్వాత అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్ ను ఆపరేషన్లు చేసేలా డీల్ కుదిర్చాడు. ఇక్కడే ఇరవైకు పైగా ఆపరేషన్లు.. అరుణ ఆసుపత్రిలో నాలుగు.. మరో ఆసుపత్రిలో పదికి పైగా ఆపరేషన్లు చేయటం ద్వారా ఒక్క హైదరాబాద్ సిటీలోనే తొంభై వరకు ఆపరేషన్లు చేయించినట్లుగా గుర్తించారు. మొత్తంగా కిడ్నీరాకెట్ కేసు విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

విదేశాలకు పారిపోయినట్లుగా భావిస్తున్న పవన్ (లియోన్) ఆచూకీ లభిస్తే ఈ కేసులో పెద్ద బ్రేక్ త్రూ అయినట్లు అవుతుందని చెబుతున్నారు.

# వేడి తగ్గిన దాడి లేదుగా సందడి !

**విశాఖ :**ఆయన మాటలలో వేడి వాడి ఉంటుంది. మంచి భాషతో పాటు చమత్కారాలు వాడతారు ప్రత్యర్ధులను తనదైన వాక్చాతుర్యంతో సెటైర్లతో ఆయన అల్లలాడించగలరు. ఆయన పూర్వాశ్రమంలో మాస్టారు కావడం వల్ల రాజకీయాల్లోనూ ఆయన ఒక విధంగా ఆ గురు పరంపరను కొనసాగించారని చెప్పాలి. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నేత దాడి వీరభద్రరావు గురించి ఇపుడు ఒక రకమైన చర్చ సాగుతోంది. మాస్టారు మౌన ముద్ర దాల్చారు అన్నదే ఆ చర్చ.ఎంతో రాజకీయ అనుభవం కలిగి ప్రతిభా పాటవాలు కూడా ఉన్న నాయకుడు దాడి. ఆయన 1985లో టీడీపీలో చేరారు. ఆ వెంటనే ఎమ్మెల్యే అయిపోయారు. 2004 దాకా అంటే ఇరవయ్యేళ్ళ పాటు ఎమ్మెల్యేగా మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012దాకా శాసనమండలిలో ఎమ్మెల్సీగా కేబినెట్ ర్యాంక్ కలిగిన ప్రతిపక్ష నేతగా కూడా దాడి పనిచేశారు.అయితే రెండోసారి తనను ఎమ్మెల్సీగా చేయలేదన్న బాధతో ఆయన ఒకే ఒక్క తప్పటడుగు వేశారు. నాడు జైలులో ఉన్న జగన్ ని కలసి వైసీపీలో చేరిపోయారు. 2014లో కుమారుడికి టికెట్ తెచ్చుకున్నారు కానీ ఓటమి పాలు అయ్యారు. ఇక అక్కడే ఉన్నా బాగుండేది. కానీ నిలకడ లేని రాజకీయం తో వైసీపీని వీడి బయటకు వచ్చారు మళ్ళీ టీడీపీలో చేరేందుకు చూశారు.తీరా 2019 ఎన్నికల వేళ వైసీపీ వేవ్ చూసి అందులో



మరోసారి చేరారు. కానీ ఈసారి జగన్ టికెట్ ఇవ్వలేదు. అంతే కాదు పార్టీ అధికారంలోకి వచ్చినా అయిదేళ్ళ పాటు ఏ నామినేటెడ్ పదవినీ ఇవ్వలేదు. దాంతో తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఆయన 2024 ఎన్నికల ముందు సొంత గూటికి చేరుకుని టీడీపీ మెంబర్ అయ్యారు.ఆనాడు ఆయన తన కుమారుడికి అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు అని అంటారు. అది దక్కలేదు అయితే గడచిన ఎనిమిది నెలలలో అనేక నామినేటెడ్ పదవుల పందేరం సాగినా ఆయనకు కానీ కుమారుడికి కానీ అవకాశం దక్కలేదు. దాంతో ఆయనలో మళ్ళీ అసంతృప్తి రాజుకుంటోందని అంటున్నారు.2012 నుంచి అటూ ఇటూ పార్టీలు మారుస్తూ రాజకీయంగా నిలకడ లేకుండా పోవడం వల్లనే ఆయనకు ఈ విధంగా జరుగుతోంది అని అంటున్నారు. దాడి 2012లో టీడీపీని వదిలేశారు అలా అనకాపల్లి రాజకీయాల్లోకి కొత్త వారు వచ్చేశారు. ఇపుడు అంతా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హవా సాగుతోంది. అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ పొత్తులో జనసేనకు వెళ్ళింది. దాంతో కీలకమైన నామినేటెడ్ పదవి పీలాకు దక్కింది. అంతే కాదు 2029లో పార్టీ టికెట్ హామీ కూడా ఆయనకే దక్కింది అని టాక్.అదే సామాజిక వర్గానికి చెందిన దాడి కుటుంబానికి నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడానికి కులమే ఒక మైనస్ అని అంటున్నారు దానికి తోడు పార్టీలు మారుస్తూ స్థానికంగా దాడి కుటుంబం తమ సొంత అనుచర బలాన్ని కోల్పోయింది అని కూడా అంటున్నారు ఇక దాడి ఫ్యామిలీకి పదవులు ఇవ్వకుండా లోకల్ టీడీపీ వర్గాలే అడ్డుకుంటున్నాయని అంటున్నారు.ఈ విధంగా రాజకీయంగా ఎటూ కలసిరాకపోవడంతో దాడి వీరభద్రరావు మాస్టారు మౌన మే నా భాష అని సైలెంట్ అయ్యారని అంటున్నారు. విశాఖ జిల్లాలో టీడీపీ బలంగా ఉంది. ఎంతో మంది నేతలు ఉన్నారు. సీనియర్లను పక్కన పెట్టి కొత్త వారిని తీసుకోవాలని పార్టీ చూస్తోంది. ఈ క్రమంలో పాత నీరు అలా పక్కకు పోతోంది అని అంటున్నారు. దాంతోనే చాలా మంది పార్టీ సీనియర్లు అన్న ముద్రతో కాలం వెళ్ళబుచ్చాల్సి వస్తోంది అని అంటున్నారు.

# యనమలకు చివరి బడ్జెట్ సెషన్ ?




**తూర్పుగోదావరి జిల్లా :**యువ లాయర్ గా ఉంటూ అన్న గారి పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చిన వారు యనమల రామక్రిష్ణుడు. అప్పట్లో ఆయన తూర్పుగోదావరి జిల్లా తుని ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు క్రియేట్ చేశారు. అలా ఎన్టీఆర్ తొలి మంత్రివర్గంలో న్యాయ, పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. అంతే కాదు 1985-89 మధ్య మంత్రిగా, 1989-94లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా, 1995-99లో శాసనసభ స్పీకర్‌గా కొనసాగారు.ఇక 1999నుంచి 2004 మధ్యలో ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అలాగే 2014 నుంచి 2019 మధ్యలో మరోసారి ఆర్థిక మంత్రిగా చేశారు. 2004-08 మధ్య కాలంలో తిరిగి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు. ఆయన ఆర్థిక మంత్రిగానే కాకుండా శాసనసభ వ్యవహారాల శాఖను వాణిజ్య పన్నుల శాఖను నిర్వహించారు. ఇక చూస్తే యనమల 1983 నుంచి 2009 మధ్యలో ఏకంగా 26 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా గెలిచారు. 2013 నుంచి ఎమ్మెల్సీగా కంటిన్యూగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది మార్చి 30తో ఆయన పదవీకాలం పూర్తి అవుతుంది. అంటే యనమల రాజకీయ జీవితంలో కేవలం 2009 నుంచి 2013 మధ్యలో నాలుగేళ్ళ కాలం తప్ప మొత్తం 42 ఏళ్ల రాజకీయం లో 38 ఏళ్ళ పాటు చట్ట సభలలోనే సాగింది. ఆయన ప్రతిపక్షంలో ఉన్నా పదవులు వరించాయి. శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా కూడా కేబినెట్ హోదాను ఆయన అందుకున్నారు.

ఈ నేపథ్యంలో మరో నెల రోజులలో ఎమ్మెల్సీగా పదవీ విరమణ చేయనున్న యనమలకు మళ్ళీ ఆ ఎమ్మెల్సీ పదవి మూడవసారి దక్కుతుందా అన్నది ఒక చర్చ. అయితే యనమలకు రాజ్యసభకు వెళ్ళాలని కోరిక ఉంది. 2026లో ఏపీలో నాలుగు ఎంపీ సీట్లు ఖాళీ అవుతాయి. అందులో ఒకటి ఇవ్వాలనుకున్నా ఆయన మరో పదిహేను నెలల పాటు వేచి చూడాల్సి ఉంది.అయితే తెలుగుదేశం పార్టీ ఇటీవల కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలను చూస్తే కనుక సీనియర్లకు నో చాన్స్ అన్నట్లుగానే ఉంది. దానికి తోడు ఈ మధ్యన కాకినాడ పోర్ట్ విషయంలో యనమల సీఎం కి రాసిన ఒక బహిరంగ లేఖలో కుల ప్రస్తావన చేయడం అధికార తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టిందని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే ఆయన తుని మునిసిపాలిటీ ఎన్నికల్లో టీడీపీకి మెజారిటీ తెచ్చి అధికార పీఠం దక్కేలా పావులు కదుపుతూ కొత్త రాజకీయానికి తెర తీశారు. ఒక వేళ ఇందులో విజయవంతం అయి మున్సిపాలిటీ దక్కినా 2026 మార్చితో ఆ పదవీకాలం పూర్తి అవుతుంది. ఈ విధంగా తన క్రెడిట్ ని చెప్పుకుని పార్టీ హైకమాండ్ చల్లని చూపుతో ఆయన మళ్ళీ చట్ట సభలలో అడుగు పెట్టడానికి చూస్తున్నారా అన్న చర్చ సాగుతోంది.అయితే యనమల రామక్రిష్ణుడు విషయంలో అయితే ఆయన మాగ్జిమం పదవులు అన్నీ తీసుకున్నారు అన్న మాట అయితే ఉంది. ఆయనకు పార్టీ ఏ విధమైన అన్యాయం చేయలేదని కూడా అంటున్నారు. ఆయన ఇపుడు ఏడున్నర పదుల వయసులో ఉన్నారు. ఆయన వారసురాలికి తుని టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్యే అయింది. అల్లుడు, వియ్యంకుడు పదవుల్లో ఉన్నారు. సో యనమలకు ఎమ్మెల్సీ పదవి పూర్తి అయితే రాజకీయంగా విశ్రాంతి జీవితం గడపడమే అని కూడా అంటున్నారు. అలా ఆలోచిస్తే ఈ నెల 24 నుంచి మొదలయ్యే బడ్జెట్ సెషన్ ఈ మాజీ ఆర్థిక మంత్రికి చివరిది కావచ్చు అన్నది చర్చగా ఉంది.

# బుమ్రా లోటును భర్తీ చేస్తాడా?

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందే పేస్ దళపతి బుమ్రా గాయం కారణంగా దూరమవడంతో టీమిండియాకు గట్టి ఝలక్ తగిలినట్టయింది. ప్రాథమిక జట్టులో బుమ్రా పేరును చేర్చినా వెన్నునొప్పితో బాధపడుతుండడంతో అతడికి విశ్రాంతినివ్వడమే మేలని బీసీసీఐ భావించింది. దీంతో ఇప్పుడు బౌలింగ్ భారమంతా వెటరన్ స్టార్ పేసర్ మహ్మద్ షమిపై పడింది. మరిప్పుడు కీలకమైన ఈ టోర్నీలో బుమ్రా లోటును భర్తీ చేస్తూ షమి జట్టుకు అండగా నిలుస్తాడా?రెండేళ్ల క్రితం భారత్‌లో జరిగిన వన్డే వరల్డ్‌కప్ తర్వాత గాయం కారణంగా షమి ఏడాదిపాటు క్రికెట్‌కు దూరమయ్యాడు. గతేడాది చివర్లో దేశవాళీతో మళ్లీ బంతి పట్టిన షమి.. ఆ టోర్నీల్లో అద్భుత ప్రదర్శనతో సత్తా చాటాడు. అంతేకాదు.. ఇటీవల జాతీయ జట్టులోకి పునరాగమనం చేసి ఇంగ్లండ్‌తో సిరీసలోనూ ఆకట్టుకున్నాడు. అయితే బుమ్రా లేని వేళ.. జట్టు 12 ఏళ్ల చాంపియన్స్ ట్రోఫీ కలను నెరవేర్చడంలో షమి కీలకంగా వ్యవహరిస్తాడా? అనే సందేహం అందరి మదిలోనూ ఉంది. కానీ, షమి ప్రదర్శనపై అనుమానాలు అవసరం లేదనీ, అతడు కచ్చితంగా మెగా ఈవెంట్‌లో సత్తా చాటుతాడని టీమిండియా



మాజీ పేసర్ లక్ష్మీపతి బాలాజీ విశ్వాసం వ్యక్తం చేశాడు. అపార అనుభవమున్న షమి.. కచ్చితంగా బుమ్రాను మరిపిస్తాడన్నాడు. 'వాస్తవానికి షమి 2019లోనూ, అలాగే చివరి వన్డే వరల్డ్‌కపలోనూ బుమ్రాకు మించి ప్రదర్శన కనబర్చాడు. అన్ని ఫార్మాట్లలోనూ బుమ్రా చాంపియన్ బౌలర్.కానీ బుమ్రా జట్టులోకి రాకముందు భారత బౌలింగ్‌ను షమినే ముందుకు నడిపించిన విషయం గుర్తుంచుకోవాలి. భారత్ విశేషంగా రాణించాలంటే.. షమి కొత్త బంతితో తొలి ఆరు ఓవర్లలో ప్రభావం చూపాల్సి ఉంటుంది.

గాయం నుంచి కోలుకున్నాక అతడి బౌలింగ్‌లో వేగం స్వల్పంగా తగ్గిన మాట వాస్తవం. కానీ షమి తన మణికట్టు సహాయంతో వైవిధ్యమైన బంతులను వేయగలడు. అతడి సీమ్‌ను అంచనా వేయడం బ్యాటర్లకు అంత సులువు కాదు. దుబాయ్‌లో పరిస్థితులు కూడా భారత్‌లో మాదిరే ఉంటాయి. కాబట్టి షమి ప్రణాళికలకు తగ్గట్టు బౌలింగ్ చేస్తే చాలు' అని బాలాజీ సూచించాడు. షమి బాధ్యత వికెట్లు తీయడమే కాదని, జట్టులో యువ పేసర్లు అర్ష్‌దీప్, హర్షిత్ రాణాలకు మార్గనిర్దేశకుడిగా ఉండాల్సిన అవసరం ఉందన్నాడు.

# మనూ భాకర్‌కు బీబీసీ అవార్డు



ప్రఖ్యాత షూటర్ మనూ భాకర్ బీబీసీ అవార్డుకు ఎంపికైంది. ఆమెను బీబీసీ 'స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ఇండియా'గా సోమవారం ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన..న్యూఢిల్లీ: ప్రఖ్యాత షూటర్ మనూ భాకర్ బీబీసీ అవార్డుకు ఎంపికైంది. ఆమెను బీబీసీ 'స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ఇండియా'గా సోమవారం ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చినందుకుగాను భాకర్‌కు ఈ అవార్డు లభించింది. మనూతోపాటు గోల్ఫర్ అదితి అశోక్, పారా షూటర్ అవని లెఖారా, టీమిండియా వైస్-కెప్టెన్ స్మృతీ మంధాన, స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఈ అవార్డుకు పోటీపడ్డారు. అయితే ప్రఖ్యాత క్రీడా పాత్రికేయులు, రచయితలతో కూడి జ్యూరీ మనూ భాకర్‌ను ఎంపిక చేసింది. 22 ఏళ్ల భాకర్ పారిస్ ఒలింపిక్స్ 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాలలో కాంస్య పతకాలు నెగ్గిన సంగతి తెలిసిందే. ఇంకా..పారా ఆర్చర్ శీతల్ దేవి (బీబీసీ ఎమర్జింగ్ ప్లేయర్), భారత మహిళల జట్టు మాజీ సారథి మిథాలీ రాజ్ (జీవిత సాఫల్య), పారా షూటర్ అవని (పారా స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ద ఇయర్) పురస్కారాలకు ఎంపికయ్యారు. ఇక..చెస్ క్రీడాకారిణి తానియా సచ్‌దేవ్‌ను 'చేంజ్ మేకర్' అవార్డు వరించింది.

# ప్రతిభకేదీ గుర్తింపు?ఒలింపిక్స్ ఆసియా క్రీడలు..

ఒలింపిక్స్, ఆసియా క్రీడలు.. రెండింటిలోనూ పాల్గొన్న తొలి తెలుగు ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ ఆమె. విశాఖ ఎక్స్‌ప్రెసగా దేశం మొత్తం గుర్తింపు తెచ్చుకున్న ఆ తెలుగమ్మాయికి స్వరాష్ట్రంలో మాత్రం చిన్నచూపే. ఆసియా క్రీడలు మొదలు జాతీయ క్రీడల వరకు ఎన్ని పతకాలు, రికార్డులు సాధించినా సరైన గుర్తింపు లభించక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. రైల్వేస్‌లో వచ్చే చాలీచాలని జీతం, వయసు మీద పడిన తల్లిదండ్రుల బాధ్యత, రెండు గదుల ఇరుకైన ఇంట్లో కనీసం పడుకోడానికి చోటు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్న భారత స్టార్ అథ్లెట్ యర్రాజి జ్యోతి కష్టాలు ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.విశాఖపట్నంలోని కైలాసపురం, మధుసూదన్ నగర్‌లో రెండు గదుల ఇరుకైన ఇంట్లో మేము నివాసముంటున్నాం. ఇంట్లోని సామాన్ల మధ్యే ఐదుగురం రెండు గదుల్లో ఇరుక్కొని పడుకుంటాం. నాన్న సూర్యనారాయణ సెక్యూరిటీ గార్డుగా రూ.ఆరు వేల జీతానికి పనిచేస్తాడు. అమ్మ.. కుమారి కొద్ది నెలల కిందటి వరకు నాలుగిళ్లలో పనిచేసేది. ఆమె ఆరోగ్యం బాగుండకపోవడంతో పని మాన్పించాం. అన్నయ్య సురేష్ పోర్టులో చిన్న ఉద్యోగం. పడుకోవడానికి తగినంత చోటు లేక అన్నయ్య ఎక్కువ నైట్ డ్యూటీలకు వెళ్తుంటాడు. నేను





ప్రస్తుతం రైల్వేస్‌లో జూనియర్ క్లర్క్‌గా రూ.25 వేలకు ఉద్యోగం చేస్తున్నా. నాన్న, అన్నయ్య సంపాదనతో ఇల్లు గడుస్తోంది. నాకొచ్చే జీతం నా శిక్షణ ఖర్చులకు కూడా సరిపోవు. ఇంతటి దయనీయ పరిస్థితుల్లో ఉన్న మమ్మల్ని పట్టించుకునేవారే కరవ-య్యారు.క్రికెటర్ల కంటే ఏం తక్కువ..క్రికెట్‌కు, క్రికెటర్లకు భారీ స్థాయిలో పురస్కారాలు, నజరానాలు ఇస్తున్నారు. కానీ నాలాంటి అథ్లెట్లపై ఎందుకింత వివక్ష చూపుతున్నారో అర్థం కావడం లేదు.

ప్రపంచంలో ఒలింపిక్స్ కంటే ప్రతిష్ఠాత్మకమైన క్రీడా పోటీలు ఏం ఉంటాయి? అలాంటి ఒలింపిక్స్‌లో నేను గత ఏడాది గాయాన్ని కూడా లెక్క చేయకుండా పాల్గొన్నా. ఆసియా క్రీడల్లో (2022 ) 100 మీటర్ల హర్డిల్స్‌లో రజతం సాధించిన తొలి భారత, తెలుగు అథ్లెట్‌గా చరిత్ర సృష్టించినా నా కష్టాన్ని గుర్తించినవారు లేరు. ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిపలో (2023) 100 మీటర్ల హర్డిల్స్ స్వర్ణం, 200 మీటర్ల హర్డిల్స్ రజత పతకాలు అందించా. ఈ పోటీల్లో స్వర్ణం నెగ్గిన తొలి భార త, తెలుగు అథ్లెట్‌ను కూడా నేనే. వరసగా మూడు జాతీయ క్రీడల్లో పసిడి, రజత పతకాలు కైవసం చేసుకున్నా.ఐదుసార్లు జాతీయ రికార్డులు నెలకొల్పా. ఇన్ని సాధించినా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నన్ను సరైన రీతిలో గుర్తించలేదు. ఉద్యోగం, ఇంటి స్థలం కోసం ఎన్ని దరఖాస్తులు పెట్టినా అవి బుట్టదాఖలే అవుతున్నాయి. నా విజ్ఞప్తి ఒక్కటే క్రికెటర్లతో పాటు ఇతర క్రీడాకారులను కూడా సమానంగా చూడండి. అయితే నాలాంటి పేదింటి క్రీడాకారిణులను కూడా ప్రోత్సహించాలని మాత్రమే కోరుతున్నా. వారిలానే నాకు కూడా ప్రభుత్వ ఉద్యోగం, ఇంటిస్థలం, మెరుగైన శిక్షణకు ఆర్థిక సా యం చేస్తే నాపైన కుటుంబ బాధ్యతల అవకాశముంటుంది.

# మొదలైంది.. సందడి





దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఓ ప్రధాన టోర్నమెంట్ జరుగుతుండడంతో పాకిస్థాన్‌లో ఎటు చూసినా క్రికెట్ సందడి కనిపిస్తోంది. 1996 వన్డే వరల్డ్‌కప్ తర్వాత భద్రతా కారణాల రీత్యా ఇక్కడ కరాచీ: దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఓ ప్రధాన టోర్నమెంట్ జరుగుతుండడంతో పాకిస్థాన్‌లో ఎటు చూసినా క్రికెట్ సందడి కనిపిస్తోంది. 1996 వన్డే వరల్డ్‌కప్ తర్వాత భద్రతా కారణాల రీత్యా ఇక్కడ ఎలాంటి ఐసీసీ టోర్నీలు జరుగలేదు. మళ్లీ ఇన్నాళ్లకు ఈనెల 19 నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం కరాచీ, లాహోర్, రావల్పిండిలోని స్టేడియాలను ఆధునికీకరించారు. ఇక ఎప్పుడెప్పుడా అని పాక్ క్రికెట్ అభిమానులు టోర్నీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుండగా, బుధవారం ఆరంభ పోరులో పాక్-కివీస్ కరాచీలో తలపడనున్నాయి. అయితే టీమిండియా పాక్‌కు రాకపోవడంతో అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. తమ దేశంలో భారత జట్టును కూడా ఇష్టపడతారని, అలాగే విరాట్‌కు పెద్ద ఎత్తున ఫ్యాన్స్ ఉన్నారంటూ స్థానిక దుకాణం యజ మాని మొయిజ్ తెలిపాడు.అందుకే తమ దుకాణంలో పాక్‌తో పాటు భారత జెర్సీలు కూడా అమ్ముడుపోతాయని, గత మూడు రోజుల్లో ఈ రెండింటిని 5000 వరకు అమ్మినట్టు తెలిపాడు. ఇతర మ్యాచ్‌ల సమయాల్లోనూ కోహ్లీ ఫొటోలను ప్రదర్శించేందుకు, అతడి పేరున్న షర్ట్‌లను వేసుకునేందుకు ఇష్టపడతారన్నాడు. మరోవైపు టోర్నీ సందర్భంగా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

# మెరిసిన మంధాన ఢిల్లీపై బెంగళూరు విజయం

వడోదర: కెప్టెన్ స్మృతి మంధాన (47 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 81) ధనాధన్ అర్ధ శతకంతో.. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. సోమవారం ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. తొలుత ఢిల్లీ 19.3 ఓవర్లలో 141 పరుగులకు కుప్పకూలింది. జెమీమా రోడ్రిగ్స్ (34), సారా బ్రైస్ (23) టాప్ స్కోరర్లు. రేణుక, జార్జియా వేర్హామ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ఛేధనలో బెంగళూరు 16.2 ఓవర్లలో 146/2 స్కోరు చేసి గెలిచింది.ఆరంభం నుంచే జోరు..: ఓ మాదిరి లక్ష్యం కోసం బరిలోకి దిగిన చాలెంజర్స్‌కు ఓపెనర్ స్మృతి మంధాన అదిరే ఆరంభాన్నిచ్చింది. తొలి ఓవర్‌లోనే రెండు బౌండ్రీలు బాదిన మంధాన.. ఆ తర్వాత మరో రెండు ఫోర్లు కొట్టింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ (42) కూడా రెండు బౌండ్రీలతో టచ్‌లోకి రావడంతో స్కోరు బోర్డు ఊపందుకొంది. ఐదో ఓవర్‌లో అరుంధతి బౌలింగ్‌లో మంధాన సిక్స్ బాదగా.. శిఖా వేసిన ఆరో ఓవర్‌లో వ్యాట్ రెండు ఫోర్లు సాధించింది. దీంతో పవర్‌ప్లేను బెంగళూరు



57/0తో ముగించింది. తొమ్మిదో ఓవర్‌లో రెండు ఫోర్లు కొట్టిన మంధాన.. సింగిల్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొంది. దీంతో 10 ఓవర్లు ముగిసే సరికి బెంగళూరు స్కోరు సెంచరీ దాటింది. అయితే, 11వ ఓవర్‌లో వ్యాట్‌ను అరుంధతి అవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. విజయానికి 9 పరుగులు కావల్సి ఉండగా..

స్మృతిని పాండే అవుట్ చేసింది. కానీ, పెర్రీ (7 నాటౌట్), రిచా (11 నాటౌట్) మరో 22 బంతులు మిగిలుండగానే జట్టును గెలుపు గీత దాటించారు.రోడ్రిగ్స్ మినహా..: షఫాలీ వర్మ (0)ను రేణుక డకౌట్ చేసినా.. కెప్టెన్ మెగ్ లానింగ్ (17) సహకారంతో జెమీమా రోడ్రిగ్స్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. పవర్‌ప్లేను ఢిల్లీ 55/1తో ముగించింది. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లోనే వేర్హామ్ బౌలింగ్‌లో రోడ్రిగ్స్ స్టంపౌట్ కావడంతో.. రెండో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మరో రెండు పరుగుల తేడాతో లానింగ్ కూడా వెనుదిరగడంతో ఢిల్లీ బ్యాటింగ్ ఒక్కసారిగా కుదుపులకు గురైంది. ధాటిగా ఆడే ప్రయత్నం చేస్తున్న సదర్లాండ్ (19)ను రేణుక పెవిలియన్ చేర్చగా.. జొనాసెన్ (1), కాప్ (12)ను ఏక్తా బిస్త్ అవుట్ చేయడంతో ఢిల్లీ 105/6తో ఇబ్బందుల్లో పడింది. అయితే, డెత్ ఓవర్లలో బ్రైస్, పాండే (14) ఏడో వికెట్‌కు 25 పరుగులు జోడించడంతో.. టీమ్ స్కోరు 140 మార్క్ దాటింది.సంక్షిప్తస్కోర్లు ఢిల్లీ: 19.3 ఓవర్లలో 141 ఆలౌట్ (జెమీమా రోడ్రిగ్స్ 34, సారా బ్రైస్ 23బీ రేణుకా సింగ్ 3/23, వేర్హామ్ 3/25, కిమ్ 2/35).

# వీఐపీ బాక్సు వద్దు



**కరాచీ:** అసలే పాకిస్థాన్ ఆర్థిక ఇక్కట్లలో కూరుకుపోయింది. ఈ తరుణంలో చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి దక్కింది. దాంతో కరాచీ, లాహోర్, రావల్పిండి స్టేడియాలను అత్యా ధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దాల్సి వచ్చింది. ఇందుకోసం పీసీబీ దాదాపు 600 కోట్ల రూపాయలు వెచ్చించిందని సమాచారం. ఫలితంగా పీసీబీ కూడా ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోంది. ఇకపోతే..టోర్నీ బ్లాక్‌బస్టర్ భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఈనెల 23న దుబాయ్‌లో జరగనుంది. ఈ పోరును పీసీబీ చీఫ్‌గా మొహిసీన్ నఖ్వీకి దుబాయ్ స్టేడియంలో రూ. 3.47 కోట్ల ఖరీదైన వీఐపీ బాక్సు నుంచి చూసే అవకాశం ఉంది. ఇందులో 30 సీట్లుంటాయి. అయితే నఖ్వీ ఆ బాక్సునుంచి మ్యాచ్‌ను చూసేందుకు నిరాకరించాడు. సాధారణ ఎన్‌క్లోజర్ నుంచే తాను పోటీని వీక్షిస్తానని స్పష్టంజేశాడు. అంతేకాదు..తనకు కేటాయించిన వీఐపీ బాక్సు టిక్కెట్లను అమ్మడం ద్వారా వచ్చిన మొత్తాన్ని పీసీబీ ఖాతాకు జమ చేయాలని ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతోపాటు అంతర్జాతీయ క్రికెట్ మండలికి అతడు సూచించాడు.

# పార్ట్ టైం.. ఫుల్ టైం.. ఎవరికైనా ఇది బెస్ట్ బిజినెస్..

# రిస్క్ లేకుండానే లాభాలు..

తక్కువ పెట్టుబడి, రిస్క్ లేని వ్యాపారం చేయడమే మీ లక్ష్యమా ? ఎంత ప్రయత్నించినా సరైన జాబ్ దొరక్క స్వయం ఉపాధి పొందే మార్గం కోసం వెతుకుతున్నారా ? ఉద్యోగం వదిలేసి పూర్తి స్థాయిలో బిజినెస్ చేయాలని కోరుకునేవారికైనా.. లేకపోతే పార్ట్ టైంగా ఇంట్లో ఉంటూ సంపాదించుకోవాలని ఆశించేవారికి ఇది అద్భుతమైన బిజినెస్ ఐడియా. ఈ వ్యాపారంలో రిస్క్ లేకుండానే మంచి లాభాలు దక్కించుకోవచ్చు. ఆ వివరాలేంటో చూద్దాం..నేటి కాలంలో భార్యా భర్త ఇద్దరూ జాబ్ చేయకపోతే ఇల్లు గడవడం కష్టం. కొంతమందికి వ్యాపారం చేయాలనే ఇష్టం ఉన్నా పెట్టుబడి పెట్టే స్థోమత ఉండదు. ఒకవేళ పెట్టినా ఉన్న కాస్త డబ్బు నష్టేట్లో మునిగిపోతుందనే భయం ఉంటుంది. రిస్క్ తీసుకుని టెన్షన్ మీదేసుకోవడం కంటే నెలఖారుకు కచ్చితంగా బ్యాంకు ఖాతాలో పడే శాలరీనే బెటర్ అని సర్దుకుపోతుంటారు. ఇక నిరుద్యోగుల పరిస్థితి మరీ దారుణం. సంపాదన లేక, ఇంటా బయటా సూటిపోటి మాటలు పడలేక నానా అగచాట్లు, అవమానాలు పడుతుంటారు. ఏదైనా సొంతంగా చేసుకుందామన్నా ఎవరూ నమ్మి ఒక్క రూపాయి కూడా ఇచ్చేందుకు ముందుకు రారు. ఇంట్లోనే ఉంటూ నెలకు ఇంత ఆదాయం ఠంచనుగా వచ్చే మార్గం ఉందంటే అది ఇదే. పార్ట్ టైం, ఫుల్ టైం అని తేడా లేకుండా నచ్చినట్టుగా ఈ బిజినెస్ చేసుకోవచ్చు. మరి, ఆ వివరాలేంటో తెలుసుకుందామా..కష్టం, తెలివితేటలలే పెట్టుబడి..భారతదేశంలో సూప్ వ్యాపారం ప్రస్తుతం లాభాదాయకమైన బిజినెస్ ఐడియాల్లో ఒకటి. తక్కువ బడ్జెట్‌తో ఇంటి నుంచే సూప్ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. చిన్నస్థాయితో మొదలుపెట్టి క్రమంగా మీ తెలివితేటలను ఉపయోగించి పెద్ద బిజినెస్?గా మార్చుకోవచ్చు. ఎందుకంటే, ప్రస్తుతం అందరికీ ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతోంది. ఉద్యోగరీత్యా టైం లేని వారు ఇంట్లో తయారుచేసిన సూప్‌లు ఎగబడి కొంటారు. మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ ఉంది. మీ కష్టం, తెలివితేటలలే, కాస్త పాకశాస్త్ర ప్రావీణ్యం జోడించి హెల్తీ, టేస్టీ రెసిపీలు వండివారిస్తే.. రోజూ 10 నుంచి 20 ఆర్డర్లు వచ్చినా మీ పంట పండినట్టే. ఒక ఉద్యోగికి



ఆఫీసులో పనిచేస్తే వచ్చే డబ్బు మీరు ఇంట్లోనే ఉండి సంపాదించవచ్చు.రూ.250తో నెలవారీ 'సిప్'తక్కువ బడ్జెట్‌తో ఇంటి నుంచి సూప్ వ్యాపారానికి అయ్యే పెట్టుబడి, లాభాలు :పెట్టుబడి : రూ.10,000-రూ.20,000 లోపే. ఇంట్లో ఎలాగూ సామాగ్రి ఉంటుంది కాబట్టి అంతకంటే తక్కువ కూడా కావచ్చు.

లాభం వివరాలు :1. సగటు అమ్మకపు ధర : ప్రతి సర్వింగ్‌కు రూ.50-రూ.1002. రోజువారీ అమ్మకాలు : 10-20 సర్వింగ్‌లు (అంచనా)3. నెలవారీ అమ్మకాలు : రూ.15,000-రూ.40,0004. లాభశాతం : 30-50% ( పెట్టుబడి, ఇతర ఖర్చులు పోను)5. నెలవారీ లాభం : రూ.4,500-రూ.20,000 వరకూ6. వార్షిక లాభం:పెంచండి.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# విశ్వనాయకుడిని ఆదుకున్న ఇళయరాజా

ఇసై జ్ఞాని ఇళయరాజా బహుముఖ ప్రజ్ఞాశాలి. కమల్ హాసన్ సొంత అన్నలాగా భావిస్తారు. కమల్ హాసన్ స్టార్ గా ఎదిగే క్రమంలో ఘనవిజయం సాధించిన అనేక చిత్రాలు ఇళయరాజా స్వరకల్పనలో వెలుగు చూశాయి. కమల్ హాసన్ తమ 'రాజ్ కమల్' బ్యానర్ పై రూపొందించిన పలు చిత్రాలకు ఇళయరాజా స్వరాలతోనే సాగారు. కమల్ నిర్మాతగా రూపొందిన తొలి చిత్రం 'రాజాపారవై' ఆ సినిమా తెలుగు వర్షన్ 'అమవాస్య చంద్రుడు' కూడా ఇళయరాజానే స్వరకల్పన చేశారు. ఆ తరువాత కమల్ నిర్మించిన చిత్రాలలో 'సతి లీలావతి' వరకు ఇళయరాజానే బాణీలు కట్టారు. 'ద్రోహి చాచి 420 సినిమాలకు కమల్ వేరే మ్యూజిక్ డైరెక్టర్స్ తో సాగారు. అలాగే తన దర్శకత్వంలో నిర్మించి, నటించిన 'హే రామ్' చిత్రానికి తొలుత ప్రఖ్యాత వయొలినిస్ట్ ఎల్.సుబ్రహ్మణ్యంతో మ్యూజిక్ కంపోజ్ చేయించారు కమల్. మరి టైటిల్స్ లో ఇళయరాజా పేరు కనిపిస్తుంది కదా! అదెలా అంటే అక్కడే ఉంది అసలు కథ.



కమల్ హాసన్ సూచనల మేరకు ఎల్.సుబ్రహ్మణ్యం 'హే రామ్'కు బాణీలు కట్టారు. సుబ్రహ్మణ్యం స్వరాలతోనే సాగిన పాటలను కూడా చిత్రీకరించారు. అయితే ఫైనల్ సౌండ్ మిక్సింగ్ కు వచ్చే సరికి సుబ్రహ్మణ్యం పేచి పెట్టారు. తనకు కోటి రూపాయలు ఇస్తేనే చేస్తానని అన్నారు. సినిమా పూర్తయ్యే సమయానికి అంత సొమ్మును ఒక్క సంగీత దర్శకునికే చెల్లించే పరిస్థితి కమల్ వద్ద లేదు. దాంతో తాను అన్నగా అభిమానించే ఇళయరాజా వద్దకు వెళ్ళారు కమల్. సుబ్రహ్మణ్యం బాణీలతో రూపొందిన పాటల చిత్రీకరణ కూడా పూర్తయిందని, వాటిని తొలగించి, ఇళయరాజా ట్యూన్స్ తో రూపొందే పాటలను మళ్ళీ షూట్ చేస్తానని కమల్ అన్నారు. అయితే మళ్ళీ అది కమల్ కు ఖర్చుతో కూడుకున్న పని అవుతుంది కదా అని ఇళయరాజా ఓ ఆలోచన చేశారు. తెరకెక్కించిన ఆ పాటలను తొలగించకుండానే, సుబ్రహ్మణ్యం మ్యూజిక్ ఉపయోగించకుండా తన స్వరాలతో పాటలు కంపోజ్ చేస్తానని ఇళయరాజా తెలిపారు. అలా కమల్ కు ఖర్చు పెరగకుండా ఇళయరాజా ఆదుకున్నారు. ఇంతకూ సుబ్రహ్మణ్యం ఆ రోజుల్లోనే కోటి రూపాయలు డిమాండ్ చేసేంత క్రేజ్ లేకపోయినా,
ఎందుకలా అన్నారు? ఈ ప్రశ్నకు సుబ్రహ్మణ్యం తరువాతి రోజుల్లో సమాధానం చెప్పారు. అదేంటంటే – 'హే రామ్'లోని అంశం హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉందని భావించి, తనను ఎవరైనా ఏమైనా చేస్తారేమో అనే భయంతోనే అలా అన్నానని వివరించారు.

## అతనితో రెండో పెళ్లికి సమంత గ్రీన్ సిగ్నల్.. జీవితాంతం నా చెయ్యి పట్టుకొనే..



గత కొద్ది రోజులుగా హీరోయిన్ సమంత రెండో పెళ్లి గురించి విపరీతమైన ప్రచారం జరుగుతోంది. అక్కినేని నాగ చైతన్య సమంత ప్రేమ వివాహం చేసుకున్నారు. 2017లో వీరి వివాహం జరిగింది. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఈ జంట 2021లో విడిపోతున్నట్లు ప్రకటించారు. సమంతతో విడాకులు తీసుకున్న తర్వాత నాగ చైతన్యను శోభితను రెండో వివాహం చేసుకున్నారు. సమంత మాత్రం సింగిల్‌గానే ఉంటున్నారు. నాగ చైతన్యతో విడాకులు తర్వాత సమంత తెలుగు సినిమాలు చేయడం కూడా తగ్గించేశారు. ఆమె బాలీవుడ్ సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఇదిలా ఉంటే సమంతకు రెండో పెళ్లికి సంబంధించి చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ సమంత మాత్రం తాను రెండో పెళ్లి చేసుకోను అని మాత్రం ఎక్కడా కూడా చెప్పడం లేదు. సమంత రెండో పెళ్లి గురించి ఓ వార్త నెట్టింట సంచలనంగా మారింది. గత కొంతకాలంగా సమంత బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో డేటింగ్ చేస్తోన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిద్దరు చాలాకాలంగా ప్రేమలో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. సమంత నటించిన 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు రాజు నిడుమోరు దర్శకత్వం వహించారు. సమంత ఇటీవల నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్‌కు సైతం రాజు నిడుమోరు దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ సమయంలోనే వీరిద్దరి మధ్య ప్రేమకు బీజం పడినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే రాజు నిడుమోరుకు ఇప్పటికే పెళ్లైంది. త్వరలోనే ఆయన ప్రచారం జరుగుతోంది.

# ఇద్దరికీ కలిసొచ్చిన నిర్ణయం!



గత యేడాది డిసెంబర్ 5న విడుదలైన 'పుష్ప –2'సినిమా ఆ ఇయర్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ మూవీ జనవరి 6వ తేదీకి రూ. 1831 కోట్ల గ్రాస్ ను వసూలు చేసిందని మైత్రీ మూవీ మేకర్స్ తెలిపారు. తెలుగులో రూపుదిద్దుకున్న ఓ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఈ స్థాయి కలెక్షన్స్ ను కొల్లగొట్టడం అనేది 'బాహుబలి –2' తర్వాత ఇదే. ఈ మూవీ విడుదలైన రోజు నుండి రకరకాల వివాదాలలో చిక్కుకుని, రకరకాల అడ్డంకులను అధిగమించి ఈ స్థాయికి చేరుకుంది. తాజాగా 'పుష్ప –2' మూవీ రూ. 1871 కోట్ల రూపాయలను ఫిబ్రవరి 17 వరకూ వసూలు చేసినట్టు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటి ఉంది. 'పుష్ప –2' విడుదల రోజునే హిందీ చిత్రం 'ఛావా' కూడా విడుదల కావాల్సింది. కానీ కారణం ఏమైనా 'ఛావా' నిర్మాతలు వెనక్కి తగ్గారు. ఓ రకంగా చూసుకుంటే ఇది గొప్ప, తెలివైన నిర్ణయం! ఎందుకంటే... పట్టుదలకు పోయి 'పుష్ప–2', 'ఛావా' చిత్రాలు ఒకే రోజు వచ్చి ఉంటే... రెండింటికి ఈ స్థాయి కలెక్షన్స్ వచ్చేవి కాదు... ఇవాళ 'ఛావా' కూడా బాలీవుడ్ లో చక్కని ఓపెనింగ్స్ తో విజయపథంలో సాగిపోతోంది. ముందు అనుకున్నట్టు డిసెంబర్ 6న 'ఛావా' వచ్చి ఉంటే... పరిస్థితి వేరలా ఉండేది. 'పుష్ప–2', 'ఛావా' రెండూ భిన్నమైన కథలతో తెరకెక్కిన సినిమాలు. ఒకటి ఎర్రచందనం స్మగ్లర్ కథ అయితే... మరొకటి దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలను అర్పించిన శివాజీ తనయుడు శంభాజీ మహరాజ్ కథ. మరాఠా ప్రజలు 'శివాజీలా జీవించు... శంభాజీలా మరణించు' అని చెబుతుంటారు. ధర్మం కోసం శివాజీ పోరాటం చేస్తే, ధర్మాన్ని వీడటం ఇష్టం లేని శంభాజీ ప్రాణత్యాగం చేశాడు. అలాంటి యోధుడి కథ 'పుష్ప–2'తో వచ్చి ఉంటే ఎలా ఉండేదో ఊహించుకోవడం కూడా కష్టమే. అయితే ఈ రెండు సినిమాలలో నాయికగా నటించింది రశ్మికా మందణ్ణ కావడంతో ఖచ్చితంగా ప్రేక్షకులు, విమర్శకులు ఈ రెండు సినిమాలను ఒకదానితో ఒకటి పోల్చి చూసేవారు. అప్పుడు కథాపరంగా 'పుష్ప–2' తేలిపోయేది. అదే సమయంలో మేకింగ్ పరంగా 'ఛావా' నిలిచేది కాదు. రెండు సినిమాల్లోనూ యాక్షన్ సీన్స్ భారీగా ఉన్నా... పిక్చరైజేషన్ లో 'పుష్ప–2'ది పై చేయి అయ్యేది... ఎమోషన్ పరంగా 'ఛావా'ది పై చేయి అయ్యేది. దాంతో మూవీ లవర్స్ రెండు వర్గాలుగా చీలిపోయే వారు. 'పుష్ప–2'కు కొందరు కొమ్ముకాస్తే... 'ఛావా'కు మరికొందరు కొమ్ముకాసేవారు. దీనికి తోడు దక్షిణాది సినిమా, ఉత్తరాది సినిమా అని సోషల్ మీడియాలో అడ్డమైన రాతలూ రాసి... వివాదాలు సృష్టించే వర్గం ఉండనే ఉంది. ఆరకంగా ఈ రెండు సినిమాలకూ భారీ నష్టం జరిగి ఉండేది. ఇవాళ 'పుష్ప–2' బాక్సాఫీస్ బరిలో తన ఆటను ముగించిన తర్వాత 'ఛావా' ఆ గేమ్ షురూ చేసి కంటిన్యూ చేస్తోంది. ఈ మొత్తం ఆటలో విజేత అంటే రశ్మికా మందణ్ణ అనే చెప్పాలి. 'ఛావా' తొలి నాలుగు రోజుల్లోనే దాదాపు రూ. 150 కోట్ల గ్రాస్ ను కొల్లగొట్టింది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఖచ్చితంగా రూ. 500 కోట్ల క్లబ్ లో చేరుతుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సో... డిసెంబర్ 5న 'పుష్ప–2'కు దారి వదిలి 'ఛావా' మేకర్స్ మంచి పనిచేశారు. వారు తీసుకున్న ఆ నిర్ణయం కారణంగా కలెక్షన్స్ రూపంలో దాని ప్రతిఫలం కనిపిస్తోంది.

## ఆ మాజీ సీఎంతో రమ్యకృష్ణకు సంబంధం..బయటపెట్టిన దర్శకుడు



నటి రమ్యకృష్ణకు ఎంతటి ఫాలోయింగ్ ఉందో అందరికి తెలిసిన విషయమే. ఒకప్పుడు హీరోయిన్‌గా, ఇప్పుడు క్యారెక్టర్ ఆరిస్టుగా రాణిస్తుందామె. ముఖ్యంగా 1990ల్లో స్టార్ హీరోయిన్‌గా తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసింది అమ్మడు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. గ్లామర్ డ్రెస్‌ల్లో కనిపించడానికే భయపడే సమయంలో బికినితో కనిపించి అభిమానులకు రమ్యకృష్ణ గట్టి షాకిచ్చారు. ఇదే సమయంలో యంగ్ హీరోల సరసన కూడా నటించి మెప్పించింది. ఒకనొక దశలో దేశంలో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా రమ్యకృష్ణ చరిత్ర సృష్టించారు. ఇదే సమయంలో తమిళ, కన్నడ భాషల్లో కూడా నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత కొత్తతరం హీరోయిన్లు ఎంట్రీ ఇవ్వడంతో రమ్యకృష్ణ హవా తగ్గిపోయింది. దీంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా అవతారం ఎత్తారామె. హీరో, హీరోయిన్లకు తల్లి పాత్రల్ల కనిపిస్తూ అలరిస్తున్నారు. ముఖ్యంగా బాహుబలి సినిమా తరువాత రమ్యకృష్ణ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే రమ్యకృష్ణ కెరీర్ బాహుబలి సినిమాకు ముందు, బాహుబలి తర్వాత అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. శివగామిగా రమ్యకృష్ణ తన విశ్వరూపాన్ని చూపించారు. ముఖ్యంగా తమిళంలో స్టార్ హీరోలతో అందరితోనూ రమ్యకృష్ణ నటించారు. అసలు రమ్యకృష్ణ పేరు చెప్పగానే మొదటగా గుర్తుకు వచ్చేది నరసింహ సినిమానే. ఆ సినిమాలో నీలాంబరి పాత్రలో రమ్యకృష్ణ నటన గురించి ఎంత చెప్పుకున్న తక్కవే. రజనీకాంత్‌ను డామినేట్ చేసేలా రమ్యకృష్ణ నటించారు.

# అనుపమకు 'డ్రాగన్' బర్త్ డే గిఫ్ట్ అయ్యేనా

:మలయాళ చిత్రం 'ప్రేమమ్' 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే 'అ...ఆ' తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో 'ప్రేమమ్'లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. 'అగరొత్తుల కురులే వలగ విసిరేసి' కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది 'కోడి' మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది.
దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న 'శతమానం భవతి' చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నంది అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన 'రాక్షసుడు' ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన 'రౌడీ బాయ్స్' నుండి అనుపమా



కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. 'కార్తికేయ –2' లో పద్ధతి గల పాత్ర చేసినా... 'టిల్లు స్క్వేర్'లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది. పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ 'బట్లర్ ఫ్లై' వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో 'పరదా' సినిమాలో అర్ధవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా 'బైసన్', లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక' వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న 'డ్రాగన్'లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాధన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! 'లవ్ టుడే' ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ 'డ్రాగన్' కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు అనుకోవచ్చు.

## తారకరత్న రెండో వర్ధంతి.. భార్య ఎమోషనల్ పోస్ట్



నటుడు నందమూరి తారకరత్న మరణించి రెండేళ్లు పూర్తయింది. 2023 జనవరి 27న యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. గుండెపోటు రావడంతో ఆయన్ను తొలుత కుప్పంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక అంబులెన్స్‌లో బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రెండు వారాలకు పైగా మృత్యువుతో పోరాడుతూ ఫిబ్రవరి 18న మృతి చెందారు. ఆయన ఆయన వర్ధంది.


## సలార్ గురించి పృథ్వీరాజ్ మరోసారి కామెంట్..



ఈ మధ్యకాలంలో తరచూ హీరో ప్రభాస్,సలార్ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు పృథ్వీరాజ్ సుకుమారన్. ప్రభాస్‌తో ఆయన సలార్ చిత్రంలో నటించారు. 2023 ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కలెక్షన్ల సునామీ సృష్టించింది. గత ఏడాది ఫిబ్రవరి 16న ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఈ యాక్షన్ థ్రిల్లర్ అప్పటినుంచి ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉంది. ఓటీటీలో టాప్ 10లో స్థానంలో ఉంది. దీనిపై పృథ్వీరాజ్ సుకుమారన్ స్పందించారు. "365 రోజుల నుంచి ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉంది. అద్భుతమైన థియేటర్ రన్ తర్వాత మా చిత్రం ఓటీటీలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా రికార్డ్ తిరగరాసింది. ఇది నేనెప్పుడూ ఊహించలేదు. ఇది కేవలం రికార్డు కాదు.. మా ప్రేక్షకుల ప్రేమ, వారి అభిమానానికి నిదర్శనం. ఈ ప్రయాణం నిజంగా మరపురానిదిగా చేసినందుకు అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు ధన్యవాదాలు" అని అన్నారు. మొదట నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో 'సలార్' స్ట్రీమింగ్ అయింది. ఆ తర్వాత జియో హాట్‌స్టార్ వేదికగా హిందీ వెర్షన్ స్ట్రీమింగ్‌లోకి వచ్చింది. ఇది గతేడాది నుంచి ఇప్పటివరకూ టాప్ 10లో ట్రెండింగ్ అవుతోంది. దీంతో ప్రభాస్, పృథ్వీ, ప్రశాంత్ నీల్ ఫ్యాన్స్ ఆనందిస్తున్నారు. సోషల్ మీడియా పెడుతున్నారు.

# పాతికేళ్ళ పకపకల 'ఇ.వి.వి.సినిమా'

సరిగా పాతికేళ్ళ క్రితం అంటే 2000 ఫిబ్రవరి 18న 'ఇ.వి.వి. సినిమా' బ్యానర్ పై రూపొందిన తొలి చిత్రం 'చాలా బాగుంది' విడుదలయింది. అప్పటికే తన హాస్య చిత్రాలతో తెలుగువారిని విశేషంగా ఆకట్టుకున్న ఇ.వి.వి. సత్యనారాయణ తొలిసారి నిర్మాతగా మారి 'ఇ.వి.వి. సినిమా' బ్యానర్ నెలకొల్పి తొలి ప్రయత్నంగా 'చాలా బాగుంది' నిర్మించి, దర్శకత్వం వహించారు. తన గురువు జంధ్యాల చూపిన బాటలోనే పయనిస్తూ, ఎలాంటి కథకైనా హాస్యం అద్ది విజయాలను చవిచూశారు ఇ.వి.వి. సత్యనారాయణ. నిర్మాతగా తన మొదటి సినిమా 'చాలా బాగుంది'లోనూ అదే పంథాను అనుసరించారు. 'చాలా బాగుంది' కథలో బరువుంది, దరువుంది, నవ్వులున్నాయి, పువ్వులున్నాయి – నవరసాలనూ మిళితం చేసి ఆ చిత్రం రూపొందించారు ఇ.వి.వి. ఈ సినిమాలో శ్రీకాంత్ వడ్డే నవీన్ హీరోలుగా నటించగా, మాళవిక ఆషా శైనీ హీరోయిన్స్. ఈ సినిమాలో మాళవిక తండ్రిగా నటించిన ప్రముఖ రచయిత ఎల్.బి.శ్రీరామ్‌మంచి మార్కులు సంపాదించారు. ఆ తరువాత రచనకు దూరంగా జరిగి, నటనలోనే సాగారు ఎల్బీ శ్రీరామ్. తొలి చిత్రంతోనే విజయం సాధించిన 'ఇ.వి.వి. సినిమా' బ్యానర్, తరువాత "మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, తొట్టి గ్యాంగ్, ఆరుగురు



పతివ్రతలు, నువ్వంటే నాకిష్టం, కితకితలు, అత్తిలి సత్తిబాబు, ఫిట్టింగ్ మాస్టర్, కత్తి కాంతారావు" వంటి చిత్రాలను నిర్మించింది. ఈ చిత్రాలన్నీ ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలోనే రూపొందాయి. ఈ చిత్రాలలో సింహభాగం ఇ.వి.వి. తనయుడు అల్లరి నరేశ్ హీరోగా నటించడం విశేషం! వీటిలో'నువ్వంటే నాకిష్టం' సినిమాలో ఇ.వి.వి. సత్యనారాయణ ఇద్దరు తనయులు ఆర్యన్ రాజేశ్ అల్లరి నరేశ్ హీరోలుగా నటించడం మరో విశేషం! ఇ.వి.వి మరణానంతరం ఆయన తనయులు 'ఇ.వి.వి. సినిమా' పతాకంపై మళ్ళీ సినిమాలు తీసే ప్రయత్నం చేశారు. తన అన్న ఆర్యన్ రాజేశ్ నిర్మాతగా, తాను హీరోగా 'బందిపోటు' అనే చిత్రంలో నటించారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656